జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :233 పేజీలు 8 వెల : 5 మంగళవారం 02 జూన్ 2026

విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు

పవన్ కళ్యాణ్‌కు పోలీసుల షాక్

నేటి నవనిర్మాణ సభకు అనుమతి నిరాకరణ

హైదరాబాద్:జనసేనాని,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తెలంగాణ పోలీసులు భారీ షాక్ ఇచ్చారు. హైదరాబాద్‌లో మంగళవారం తలపెట్టిన జనసేన నవనిర్మాణ సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, శాంతిభద్రతల దృష్ట్యా జనసేన సభకు అనుమతి ఇవ్వలేమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో కోర్టును ఆశ్రయించారు జనసేన నేతలు. నవనిర్మాణ సభకు కోర్టులో అనుమతి లభిస్తుందా లేదా అన్న ఉత్కంఠ నెలకొంది. జనసేన నేత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము సభ పెట్టట్లేదని, సమావేశం నిర్వహించుకుంటున్నామని చెప్పారు. కన్వెన్షన్ సెంటర్లలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంపై పోలీసులకు సమాచారం ఇస్తే సరిపోతుంది.. అనుమతి ఎందుకు తీసుకోవాలని ప్రశ్నించారు. సరైన కారణాలు చెప్పకుండా పోలీసులు అనుమతి నిరాకరించారని, సమావేశం అనుమతి కోసం కోర్టును ఆశ్రయించామని చెప్పారు. అయితే.. జనసేన సభను అటు అధికార కాంగ్రెస్, విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. జనసేన సభను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతే ఇక్కడ నవ నిర్మాణ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనువణువునా తెలంగాణపై వ్యతిరేకతను నింపుకున్న పవన్... ఇప్పుడు తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ ఎజెండాను మోస్తున్నారని మండిపడ్డారు. ఇదిలా ఉండగా.. పవన్ కళ్యాణ్ కు స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు టీఆర్ఎస్ చీఫ్ కవిత. పవన్ కళ్యాణ్ ముందు మీ సెక్రటేరియట్ లోకి నీళ్లు రాకుండా చూసుకోండి.. ఆ తర్వాత తెలంగాణ నవ నిర్మాణ సభ పెట్టుకోండని అన్నారు .

ఎన్డీఏ కూటమి వరుస విజయాలు సాధించాలి

అందుకు ప్రతి కార్యకర్తా కృషి చేయాలి తునిలో టీడీపీ కార్యకర్తలతో చంద్రబాబు

కాకినాడ:ఎన్డీఏ కూటమి వరుస విజయాలు సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. 'పార్టీయే సుప్రీం.. కార్యకర్తే నాయకుడు' అనే సిద్ధాంతంతో ప్రతి ఒక్కరూ పార్టీ సైనికుడిగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాల ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆదేశించారు. తునిలో టీడీపీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశర చేశారు. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్ అందించడం ద్వారా కరెంటు బిల్లుల భారాన్ని తగ్గిస్తామని సీఎం తెలిపారు. అలాగే రైతులకు ఉచిత వ్యవసాయ పంపుసెట్లు, యూనివర్సల్ హెల్త్ స్కీమ్ కింద రూ. 2.5 లక్షల వరకు ఉచిత వైద్యం వంటి పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామ, క్లస్టర్ స్థాయి సమావేశాల్లో మహిళల భాగస్వామ్యాన్ని భారీగా పెంచాలని పేర్కొన్నారు. పార్టీని నమ్ముకుని పనిచేసే కార్యకర్తలను ఆర్థికంగా ఎదిగేలా చేయడం తమ నైతిక బాధ్యత అని చంద్రబాబు చెప్పారు. జూన్ 21న రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, అనంతరం జూన్ 25 నుంచి నాయకులు, కార్యకర్తలు పర్యావరణ హితంగా సైకిళ్లపై ఇంటింటి ప్రచారం చేపట్టాలని సూచించారు. గత ఎన్నికల్లో సాధించిన 55.5 శాతం ఓట్ల కంటే మరింత ఎక్కువ ప్రజా మద్దతు సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన డిక్షనరీలో ఓటమి అనే మాట ఉండకూడదని.. ప్రతి కార్యకర్త ఏకపక్షంగా గెలుపు సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. తుని నియోజకవర్గం చామవరంలో పేదల సేవలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ దివ్యాంగ యువకుడిని ఆప్యాయంగా పలకరించారు. సీఎం స్వయంగా అతని దగ్గరకు వెళ్లి భుజంపై చేయి వేసి ఫోటో దిగడంతో ఆ దివ్యాంగ యువకుడు సంతోషంతో ఉప్పొంగిపోయాడు. యువకుడి తల్లిదండ్రులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతూ, 'మీరంటే మా కుమారుడికి ఎంతో అభిమానం' అని తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

తెలంగాణ ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ బిడ్డలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న కేసీఆర్ వారికి నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల మీద దశాబ్దాల పాటు సాగిన అణచివేతపై పోరాడి, అనేక అవాంతరాలను అధిగమించి, శాంతియుతమైన పార్లమెంటరీ పంథాలో, ప్రజాస్వామ్య యుతంగా కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ తెలిపారు. ఉమ్మడి పాలనలో తీవ్ర వివక్షకు గురై, దిక్కుతోచని స్థితిలో ఉన్న తెలంగాణను స్వయం పాలనలో ఒక దిక్సూచిలా మార్చుకున్నామని, 'పరిపాలన చేతగాదు' అని విమర్శించిన నోళ్లు మూతపడేలా ప్రగతి పాలనను అందించామని గులాబీ అధినేత గుర్తు చేశారు. నూతన రాష్ట్రంగా ఏర్పాటైన పదేండ్ల కాలంలోనే సకల జనుల సంక్షేమం, సమస్త రంగాల సమగ్ర ప్రగతిని సాధించి, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుకున్నామని కేసీఆర్ వివరించారు.

సాగునీరు, తాగునీరు, విద్యుత్, వ్యవసాయం, విద్య వైద్యం తదితర సంక్షేమ రంగాల్లో తెలంగాణ సాధించిన ప్రగతి నేడు యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచిందనీ కేసీఆర్ తెలిపారు. ఒకప్పుడు ఎడారిలా మారిన తెలంగాణను.. నేడు కోటి ఎకరాల మాగాణంగా మార్చి, అన్నపూర్ణగా తీర్చిదిద్దిన ఘనత నాటి పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని కేసీఆర్ ఘంటాపథంగా చెప్పారు.

జూన్ 7 నుంచి 21 వరకు యోగా కార్యక్రమాలు

రెండున్నర లక్షల మందిని భాగస్వాములను చేస్తాం

వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ

రైల్వే జోన్ కల సాకారమయ్యింది

రైల్వేజోన్ రాకతో ఉత్తరాంధ్రకు మహర్దశ

ఇచ్ఛాపురం సంబరాల్లో కేంద్రమంత్రి రామ్మోహన్



రైతుల సంక్షేమానికి ముందస్తు నీటి విడుదల

ధవళేశ్వరం: ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఖరీఫ్ సీజన్ కోసం.. గోదావరి డెల్టాకు ముందుగానే నీటిని విడుదల చేస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం పరిధిలోని ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద గోదావరి నదికి పూజలు చేసిన మంత్రి.. అనంతరం స్విచ్ నొక్కి నీటిని విడుదల చేశారు. తూర్పు డెల్టా కాలువ ద్వారా 85 వేల ఎకరాలకు, నిడదవోలు, కొవ్వూరు కాలువల ద్వారా మరో 41 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉండటంతో రైతులు ముందుగానే నాట్లు వేసుకోవాలని సూచించారు. బ్యారేజీ గేట్ల మరమ్మతులకు కూటమి ప్రభుత్వం రూ.148 కోట్లు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. కాలువల మరమ్మతులకు మరో రూ.13 కోట్లు విడుదల చేసి సాగునీటి సంఘాల ద్వారా 80 శాతం పనులు చేపట్టినట్లు వివరించారు. ఎంపీలు సానా సతీశ్, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, గంటి హరీశ్‌మాథుర్, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం పాల్గొన్నారు.

రెండో కప్పు.. భలే కిక్కు

జెన్‌జీ ఆశయాలకు అనుగుణంగా గొంతు వినిపించేందుకు 'సేనాగళం'

అమరావతి: సామాజిక సామరస్యం, బాధ్యతాయుత రాజకీయాలు, జెన్‌జీ ఆశయాలకు అనుగుణంగా గళం వినిపించడమే ప్రధాన లక్ష్యంగా 'సేనా గళం' అనే కమిటీని ఏర్పాటుచేస్తున్నట్లు జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రకటించారు. పార్టీ ముఖ్యనేతలతో ఆదివారం ఆయన మంగళగిరిలోని కార్యాలయంలో సమావేశమయ్యారు. పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. 'జనసేన అభ్యుదయ భావాలతో ముందుకెళ్లాలి. రాజకీయపార్టీగా సామాజిక బాధ్యతతో పనిచేయాలి. అందుకే సేనాగళం ఏర్పాటుచేశాం. సమకాలీన రాజకీయాల్లో రాజ్యాంగానికి కట్టుబడి అన్ని వర్గాలకూ గౌరవం ఇస్తూ దేశ సమగ్రతకు భంగం వాటిల్లకుండా ఈ కమిటీ వ్యవహరించాలి. ఒక సామాజికవర్గం వాళ్లు విమర్శ చేస్తే అదే సామాజికవర్గాల వారితో ప్రతివిమర్శ చేయించే విధానం సరికాదు.

మనవాటా మనకు దక్కేలు చర్యలు

హైదరాబాద్,
ఎల్‌నినోప్రభావంతోవర్షాభావపరిస్థితులునెలకొంటాయనివాతావారణ శాఖ నివేదిస్తున్నందున కృష్ణా, గోదావరిజలాల్లోమన వాటా జలాలు దక్కేలాచూడాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎగువ రాష్ట్రాలు డ్యామ్‌లు నిండిన తర్వాతే నీళ్లు వదిలే విధానాన్ని పాటిస్తే మనకు ఇబ్బందులు ఎదురవుతాయని సీఎం పేర్కొన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకల్లోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొనేలా ఉన్నందున అంతరాష్ట్రజలాల్లో ప్రొరేటా ప్రకారం తెలంగాణకు రావాల్సిన వాటా జలాలు వచ్చేలా ఆయా రాష్ట్రాల అధికారులతో ముందుగానే చర్చించి తగిన కార్యాచరణ రూపొందిం చాలని సీఎం నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల వర్షాకాల సన్నద్ధతపై సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి సోమవారం సమీక్షనిర్వహించారు. మహారాష్ట్రలోని కోయనా డ్యామ్ నీటిని వంద శాతం జలవిద్యుదత్పత్తికే మహారాష్ట్రవినియోగిస్తోందని... ఆ మొత్తం నీటిని మనం తీసుకొని వారికి అవసరమైన విద్యుత్ సరఫరా చేసే దానిపై ఆ రాష్ట్ర అధికారులతో చర్చించాలని సీస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. గోదావరినది నుంచి ఏటా వేల టీఎంసీల జలాలు సముద్రం పాలవుతున్నాయని... అయితే ఆ వరదంతా చాలా స్వల్ప కాలంలోనే వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.. ఈ నేపథ్యంలో ఇటు గోదావరి, అటు ప్రాణహితల వైపు నుంచి వచ్చే వరదను ఎలా మళ్లించాలనే దానిపై స్పష్టమైన విధానం రూపొందించాలని సీఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నిర్మించిన సీలేరు, తుంగభద్ర డ్యామ్‌ల నుంచి ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో తెలంగాణకు రావాల్సిన వాటాపై నివేదిక రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సీఎం ఆదేశించారు. డ్యామ్‌ల మెయింటెనెన్స్‌పై ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. గతంలోకడెం ప్రాజెక్టులో తలెత్తిన ఇబ్బందులను సీఎం గుర్తు చేశారు. గేట్ల మరమ్మతులు, మెయింటెనెన్స్‌లకు సంబంధించి ఇప్పటికే రూ.300 కోట్లు విడుదల చేశామని ఆర్థిక శాఖ అధికారులు ముఖ్యమంత్రికితెలియజేశారు. ఎన్ని నిధులు అవసరమైనా వెంటనే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. ఈ వర్షాకాలంలో ఎక్కడైనా డ్యామ్‌ల విషయంలో ఇబ్బందులు తలెత్తితే అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి హెచ్చరించారు. వాతావరణ శాఖ అంచనాలు, నివేదికల ఆధారంగా పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంటల మార్పిడి, పంటల వైవిధ్యత, తక్కువ నీరు వినియోగించుకునే పంటలు, పంట రకాల సాగుపై రైతులకు రైతు వేదికల నుంచి అవగాహనకల్పించాలని సీఎం సూచించారు. ఈ విషయంలో ఏఐ టెక్నాలజీతో రూపొందించిన వీడియోలను ప్రదర్శించాలని సీఎం తెలిపారు. టీవీ ఛానెళ్లలోనూ ఇందుకు సంబంధించిన ప్రసారాలు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పంటలసాగుతో పాటు అవసరమైనవిత్తనాలు, ఎరువుల సరఫరాలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రామగుండం ఫ్యాక్టరీ నుంచి ఉత్పత్తి అయ్యే యూరియా అంతా తెలంగాణకే కేటాయించేలా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతేడాది వరదల సమయంలో కామారెడ్డి, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో తాను క్షేత్ర స్థాయిలో పర్యటించినసమయంలో ఇచ్చిన హామీల అమలుపై అధికారులనుముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రశ్నించారు. నాడు ఇచ్చిన హామీలు.. వాటి ప్రస్తుతపరిస్థితి.. ఏవైనా నెరవేరకుంటే అందుకు కారణాలతో తనకు నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. హామీల అమలులో నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విపత్తుల సమయంలో విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినపుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం సూచించారు. వడగాలులు, వరదల సమయంలోప్రజలు ప్రాణాలు, ఆస్తులు కోల్పోయినప్పుడువెంటనే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి బాధిత కుటుంబాలకు పరిహారం అందేలా చూడాలన్నారు. వరదలసమయంలోదెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు, కూలిన వంతెనల స్థానంలో నూతనవంతెనల నిర్మాణం, ఇతరపనులకువిపత్తునిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000కోట్లను నిబంధనల ప్రకారం వ్యయం చేయాలని సీఎం సూచించారు. క్యూర్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో వర్షాకాలంలో రోడ్ పైవరద నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నీరు నిలిచే 141ప్రదేశాలను గుర్తించి వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మించాలని గతంలో నిర్ణయించామని, వాటి పురోగతిపైముఖ్యమంత్రిఅధికారులను ప్రశ్నించారు. ఇప్పటికే11వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పూర్తి చేశామని, మిగతా వాటి పనులుకొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఆ పనులుయుద్ధప్రాతిపదికనచేపట్టాలని.. వాటి పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీనియర్ అధికారి జయేశ్రంజన్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాకాలంలో నగరంలో సమస్యలపరిష్కారానికి మూగ్గురుకమిషనర్లు, మూడు నగరాల పోలీస్ కమిషనర్లుసమన్వయంతో ముందుకు సాగాలని సీఎం సూచించారు. వర్షాభావపరిస్థితులునెలకొన్నాహైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలో ఏ ప్రాంతాలోనూ తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతానికి ఎటువంటి ఇబ్బందులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు. పరిస్థితికితగినట్లు తాగు నీరు, విద్యుదుత్పత్తి, సాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు నీటి కేటాయింపులు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ వర్షాకాలానికి అవసరమైన సామగ్రిని ముందుగానే సమీకరించుకోవాలని సీఎం సూచించారు. గాలిదుమ్ములు, భారీ వర్షాలతోట్రాన్స్‌ఫార్మర్లుదెబ్బతిన్నపుడు, లైన్లు తెగిపోయి సరఫరా నిలిచినప్పుడు తక్వణమే స్పందించి మరమ్మతులు పూర్తి చేసి సరఫరానుపునరుద్ధరించాలని ఆదేశించారు. జిల్లాల స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలు నిర్ణీత సమయంలో భేటీ అవుతూ ఉండాలనిముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో ముందుకు సాగితే ప్రజాసమస్యలుపరిష్కారమవుతాయన్నారు. రాష్ట్ర స్థాయితో పాటు జిల్లా, మండల స్థాయిలోనూ రెవెన్యూ, పోలీసు, వైద్యారోగ్య, విద్యుత్, పంచాయతీరాజ్, పట్టణాభివృద్ధి శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే సమస్యలన్నీపరిష్కారమవుతాయని సీఎం అన్నారు. సమీక్షలో ఎంపీ వేంనరేందర్ రెడ్డి, డీజీపీ సి.వి.ఆనంద్, వివిధ శాఖలఉన్నతాధికారులు సందీప్ కుమార్ సుల్తానియా, వికాస్ రాజ్, దాన కిశోర్, టి.కె.శ్రీదేవి, ఏ.వి.రంగనాథ్, నవీన్ మిట్టల్, సురేంద్ర మోహన్, క్రిస్టినాజోంగ్తూ, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరికమిషనర్లు ఆర్.వి.కర్ణన్, సృజన, వినయ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం భూముల ధరలకు రెక్కలు

వేలంలో ఎకరాకు రూ.204 కోట్ల ధర

హైదరాబాద్:రాయదుర్గం ఐటీ కారిడార్‌లో భూముల ధరలు మరోసారి ఆకాశాన్ని తాకాయి. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ నిర్వహించిన భూముల వేలంలో ఎకరాకు రూ.204 కోట్ల ధర పలికింది. దీంతో ఐటీ కారిడార్‌లో భూములకు ఉన్న భారీ డిమాండ్ మరోసారి స్పష్టమైంది. తాజాగా టీజీఐఐసీ 5.09 ఎకరాల భూమిని వేలానికి పెట్టగా, ఈ వేలం ద్వారా వెయ్యి కోట్ల రూపాయలకు పైగా ఆదాయం సమకూరింది. ఐటీ, వాణిజ్య రంగాల విస్తరణతో ఈ ప్రాంతంలో భూముల విలువలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇదిలా ఉండగా, కేవలం రెండు రోజుల క్రితమే నిర్వహించిన మరో భూముల వేలంలో ఎకరాకు రూ.237 కోట్ల రికార్డు ధర పలికింది. ఆ వేలం ద్వారా టీజీఐఐసీకి రూ.1,490 కోట్ల ఆదాయం లభించింది. ÷ూజా వేలం, గత వేలం కలిపి రెండు విడతల్లో టీజీఐఐసీకి దాదాపు రూ.2,500 కోట్ల ఆదాయం సమకూరింది. రాయదుర్గం ఐటీ కారిడార్‌లో భూముల కోసం పెట్టుబడిదారులు, సంస్థలు తీవ్ర పోటీ పడుతుండటంతో భూముల ధరలు కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి.

మద్దతు ధరకు తడిసిన ధాన్యం కొనుగోళ్లు

సూర్యాపేట: వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, ధాన్యం కొనుగోళ్ల ప్రగతిని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా.. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా ఇప్పటివరకు సుమారు 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విజయవంతంగా సేకరించామని మంత్రి తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో, ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేసిందని ఆయన స్పష్టం చేశారు. చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. యాసంగిలో మొత్తం భారతదేశం నుంచి కేంద్రానికి అందిన ధాన్యంలో 63 శాతం వాటా ఒక్క తెలంగాణ రాష్ట్రం నుంచే వెళ్లడం మన రైతుల కష్టానికి, ప్రభుత్వ సహకారానికి నిదర్శనమని మంత్రి ఉత్తమ్ కొనియాడారు. అలాగే, గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం అమ్మిన రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా, కేవలం 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలో ధాన్యం కొను గోలు పక్రియను మరింత వేగవంతం చేసి, రాబోయే జూన్ 4వ తేదీ లోపు కొనుగోళ్లన్నింటినీ పూర్తిగా ముగించాలని అధికారులను ఆదేశిం చినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఆదివాసీల సొంతింటి కల నెరవేరుస్తున్నాం

ఆదిలాబాద్: ఆదిలాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆదిలాబాద్ ఆదివాసీల సొంతింటి కల నెరవేరాలని ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున పేదలకు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. కాగజ్‌నగర్‌లో పర్యటించిన సీఎం.. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. తండాలు, గూడేల్లో ఉండే అర్హులైన ఆదివాసీ బిడ్డల కోసం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి నూరుశాతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి. గుడిసెలు లేని ఆదిలాబాద్ జిల్లాను నేను చూడాలనుకుంటున్నా. రాష్ట్రంలో సెప్టెంబర్ 17న మరో లక్ష గృహప్రవేశాలు చేస్తాం. కొత్తగా మరో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను ఈ వేదిక నుంచే మంజూరు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నానని అన్నారు. కాళేశ్వరంలో పెట్టిన రూ. లక్ష కోట్లు గోదావరిలో కలిసిపోయాయి. బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్‌లోని ప్రాజెక్టులను పట్టించుకోలేదు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించి ఆదిలాబాద్‌లోని 2 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల కోసం మహారాష్ట్ర సీఎంకు లేఖ రాశాను. అయినా అక్కడి నుంచి స్పందన లేదు. తెలంగాణ సీఎం అంటే మహారాష్ట్ర సీఎంకు ఎందుకంత చిన్నచూపు అని అన్నారు. సమస్య పరిష్కరించడానికి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలని మరోమారు డిమాండ చేశారు. పోలవరం ప్రాజెక్టు కోసం తెలంగాణలోని 7 గ్రామాలను ఏపీలో కలపలేదా? తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు వల్ల మహారాష్ట్రకు కలిగే నష్టాన్ని భరిస్తాం. మహారాష్ట్ర నుంచి 2వేల ఎకరాలు మాత్రమే అడుగుతున్నాం అని అన్నారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇందిరమ్మ ఇండ్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కొమురం భీం జిల్లాలో పర్యటించిన సీఎం.. కోలామ్ ఆదివాసీ బిడ్డల ఇందిరమ్మ గృహప్రవేశాలు చేయించారు. కొత్తగూడలో 25 ఇండ్ల సామూహిక గృహ ప్రవేశాల సందర్భంగా.. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇండ్ల గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు. కోలామ్ ఆదివాసీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిన విషయం తెలిసిందే. గృహ ప్రవేశం సందర్భంగా కొత్త ఇందిరమ్మ ఇంట్లో ఆదివాసీలతో కలిసి ఇప్పపువ్వు లడ్డు తిన్నారు సీఎం. గృహ ప్రవేశం సందర్భంగా ఆడబిడ్డలకు పట్టు బట్టలు అందించారు.. ఈ సందర్భంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రూ.112.14 కోట్లతో అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. చింతల మానేపల్లిలో 132/3 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు.కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 18 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కలెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. నియోజవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున మొదటి విడత 4 లక్షల 50 వేల ఇండ్లు ఇచ్చాం అని సిఎం అన్నారు. ఆ లెక్కన ఇస్తే గూడేలలో ఉన్న ఆదివాసీలకు అందరికీ ఇవ్వలేమనే అభ్యర్థన వచ్చిందని, అందుకే ఆదివాసీ ప్రాంతానికి, గూడేలలో ఉన్న ఆదివాసీలు నివసించే ప్రాంతంలో ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రస్థాయిలో ఇచ్చిన 4 లక్షల 500 ఇండ్లు కాకుండా.. గూడేలకు ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా మళ్లీ కొత్త సంకల్పం తీసుకుంటున్నాం. రాష్ట్రం మొత్తం లో ప్రారంభించే ఇండ్లకు ఆదివాసీ ప్రాంతం నుంచే లక్ష ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టామని అన్నారు. మళ్లీ అదనంగా రెండున్నర లక్షల ఇండ్లు ఇచ్చేందుకు ఈ ప్రాంతంనుంచే శ్రీకారం చుదుతున్నాం అన్నారు. లక్షల 50 వేల ఇండ్లకు అదనంగా రెండో విడతలో మరో రెండు లక్షల ఇండ్లు ఇస్తామన్నారు. మొదటి ప్రాధాన్యత ఆదివాసీ గూడేలలో గుడెసెల్లో ఉన్నోళ్లకు, లంబాడీ తండాల్లో ఉన్న గుడిసెల్లో ఉన్న వాళ్లకే ఇండ్లు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 62లక్షల క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశాం. మొత్తం 75లక్షల క్వింటాళ్ల వడ్లు కొంటాం. జూన్ 15 నాటికి ఈ కొనుగోళ్లు పూర్తవుతాయి. మేం సేకరించిన వడ్లు, మక్కలు, జొన్నలను కేంద్రం కొనాలి. దీనికి కిషన్‌రెడ్డి సహకారం అందించాలి. వడ్లు కొనకపోతే జూన్ 15 తర్వాత కేంద్రంపై యుద్ధం చేస్తాం అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

జూన్ 7 నుంచి 21 వరకు యోగా కార్యక్రమాలు

అమరావతి: ఏపీలో జూన్ 7 నుంచి 21 వరకు యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ సారి 2.5 లక్షల మందిని యోగా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు చెప్పారు. రాష్ట్రంలో సర్టిఫైడ్ యోగా సాధకులను తయారు చేయాలని, వెస్టర్న్ బైపాస్‌లో 25 వేల మందితో యోగా కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. పొదుపు చర్యల్లో భాగంగా 30 రోజుల నుంచి 15 రోజులకు కుదించినట్లు తెలిపారు. జూన్ 21న ప్రధాన యోగా కార్యక్రమం వెస్టర్న్ బైపాస్ రోడ్డుపై నిర్వహించాలనే దానిపై ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలో పోలీసులు, బీఆర్ అంబేద్కర్ కోనసీమలో రైతులు, కృష్ణా జిల్లాలో లారీ ఓనర్ల అసోషియేషన్ ద్వారా యోగా చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ఏడాది రెండున్నర లక్షల మందిని భాగస్వామ్యం చేయాలని సీఎం చంద్రబాబు కోరినట్లు తెలిపారు. వెస్టర్న్ బైసాప్‌లో 25 వేల మందితో యోగా చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. 2020-25 వరకు మెంటల్ హెల్త్ విషయంలో సగటున 8 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని సత్యకుమార్ తెలిపారు. డయాబెటిక్స్, హైపర్ టెన్షన్‌ల కేసులు విపరీతంగా పెరగుతున్నాయన్నారు. అందుకే ఆధునిక జీవన విధానంలో ధ్యానం చాలా అవసరమన్నారు. జూన్ 1 నుంచి 30 వరకు యోగాకు సంబంధించి యూట్యూబ్ వీడియోలను 3 నిముషాల నుంచి గంట వరకు మంతెన సత్యనారాయణ రాజు తయారు చేసినట్లు తెలిపారు. యోగాను విద్యా కరిక్యులమ్‌లో కూడా చేర్చడం జరిగిందని... వేసవి కాలం తరువాత విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తామన్నారు. జూన్ 1 నుంచి జూన్ 20 వరకు యోగాలో వివిధ పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ కోసం మీడియా కూడా సహకరించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. జూన్ నెలను ఫిజికల్, మెంటల్ హెల్త్‌కు అంకితం చేసుకోవాలని యోగా, నేచరోపతి సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు పిలుపునిచ్చారు. 90 వీడియోలను ఒక్కొక్కటి 5 నిముషాల నిడివితో రెడీ చేసినట్లు తెలిపారు. 21 వ్యాధులకు సంబంధించి థెరపిటిక్ యోగా వీడియోలు 15 నిముషాలు ఉండేలా తయారు చేశామన్నారు. యోగా పట్ల ఉన్న అనుమానాలు, అపోహలు పోగొట్టేలా 50 వీడియోలు చేసినట్లు చెప్పారు. వీటిని డౌన్ లోడ్ చేసుకోవడానికి వాట్సాప్ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. 8142404888 అనే వాట్సాప్ నెంబర్‌కు హాయ్ అని మెసేజ్ పెడితే గూగుల్ లింక్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని మంతెన సత్యనారాయణ రాజు పేర్కొన్నారు.ం

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ

శ్రీకాకుళం: ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక.. రైల్వే జోన్ సాకారమైందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితమే దక్షిణ కోస్తా రైల్వే జోన్ అని తెలిపారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుపై ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ వద్ద నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త జోన్ ఏర్పాటుతో లక్షలమంది ప్రయాణికులకు లబ్ధి చేకూరుతుందన్నారు. రైల్వేను అభివృద్ధి చేస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంతోనే కృషి చేసినట్లు చెప్పారు. 'రైల్వే జోన్ కోసం పార్లమెంట్‌లో నిరంతరం మాట్లాడా. ఇచ్ఛాపురం బ్రిడ్జి సమస్యకు కూటమి ప్రభుత్వంలోనే పరిష్కారం లభిస్తుంది. బ్రిడ్జి మాత్రమే కాకుండా అండర్ బ్రిడ్జిపైనా దృష్టి సారిస్తాం. ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌ను రూ.12 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం. ఇచ్ఛాపురం అంటే మూలన ఉండేది కాదు.. ముఖ ద్వారం కాబోతోంది. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుకు ఉత్తరాంధ్ర ప్రజల తరఫున ధన్యవాదాలు అని రామ్మోహన్ నాయుడు అన్నారు. విశాఖ జోన్ కోసం పార్లమెంట్‌లో అనేక పర్యాయాలు పోరాడానని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. రైల్వే జోన్ సాధన కోసం ఆ రోజుల్లో ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో దీక్ష చేపట్టినట్లు గుర్తుచేశారు. నేడు కేంద్ర మంత్రిగా ఉండి దక్షిణ కోస్తా రైల్వే జోన్ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేటి నుంచి విశాఖపట్నం నుంచి పరిపాలన ప్రారంభమైందన్నారు. 'కొత్త రైల్వేజోన్ ద్వారా ఇక నుంచి మన సమస్యలను మనం తీర్చుకోగలం' అని తెలిపారు. ఇచ్ఛాపురం మండలం ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతం ఏ.ఏస్ పేట వద్ద సౌత్ కోస్ట్ రైల్వేజోన్ స్వాగత బోర్డ్‌ను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్ అశోక్ సోమవారం ఆవిష్కరించారు. కొబ్బరికాయ కొట్టి, జోన్ ప్రారంభోత్సవానికి గుర్తుగా మొక్కను నాటారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ.. 'గతంలో స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు కృషి చేశారు. 12 సంవత్సరాలుగా నా భుజాలపైన సమస్యను వేసుకొని పోరాడి రైల్వే జోన్‌ను సాధించా' అని చెప్పారు. ఈ సరికొత్త రైల్వే జోన్ ప్రారంభం నేపథ్యంలో తెలుగు ప్రజలకు, ఆంధ్ర రాష్ట్రానికి, శ్రీకాకుళం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే బలమైన లీడర్ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు శ్రీకాకుళం జిల్లా ప్రజల తరఫున కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు.

ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

న్యూఢిల్లీ:రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొంటానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ధాన్యం రోడ్లపై కుప్పలు కుప్పలుగా పడి ఉందని అన్నారు. బీజేపీ ఆందోళనతో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని తెలిపారు. సోమవారం ఢిల్లీలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎంత పంట పడిందనే సమాచారం కేంద్రానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతుల వద్ద ఉన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోవడంతోనే ధాన్యం కొనుగోళ్ల సమస్యలు వచ్చాయని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ పోరాటంతోనే ఆయా కొనుగోలు కేంద్రాలకు లారీలను రేవంత్ ప్రభుత్వం పంపుతోందని చెప్పారు. తెలంగాణ నుంచి కేంద్ర కమిటీలోకి ఎవరు వెళ్తారనే విషయంపై కేంద్ర హైకమాండ్ ఓ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. నేడు ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామని రాంచందర్‌రావు తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా బీజేపీ జాతీయ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. తెలంగాణ, కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దిశగా తమ పార్టీ జాతీయ నాయకత్వం కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణపై బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టి సారించిందని అన్నారు. బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై పెట్టిన పోస్టర్లకు.. పార్టీలో గ్రూప్ తగాదాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బీజేపీలో అంతర్గత కలహాలు సృష్టించాలనే ఈటలపై ఎవరో పోస్టర్లు పెట్టారని మండిపడ్డారు. పోస్టర్లు పెట్టిన వారిపై పార్టీపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంపై డీజీపీ, కమిషనర్‌కి ఫిర్యాదు చేశామని రాంచందర్‌రావు పేర్కొన్నారు.

విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు

ముంబై:విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు చేయాలని ఆ సంస్థ సీఈవో రాబిన్ ఖుదాను ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. సోమవారం ముంబయిలో ఎయిర్ ట్రంక్ సీఈవోతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖపట్నం అన్ని విధాలా అనుకూలత కలిగి ఉందని ఆయనకు మంత్రి లోకేష్ వివరించారు. అలాగే డేటా సెంటర్ హబ్‌గా విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఏఐ, డేటా హైపర్ స్కేల్ హబ్‌గా విశాఖ నగరం ఆవిర్భవిస్తోందన్నారు. విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్, అదానీ కనెక్స్ తదితర ప్రధాన ప్రాజెక్టుల పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని రాబిన్ ఖుదాకు మంత్రి లోకేష్ సోదాహరణగా వివరించారు. విశాఖపట్నం నగరంలో 6 గిగావాట్ల డేటా సెంటర్లను ఏర్పాటు చేయాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎయిర్ ట్రంక్ సీఈవోకు లోకేష్ స్పష్టం చేశారు. మల్టీ - గిగావాట్ ఏఐ మౌలిక సదుపాయాలు, సంపూర్ణ ఎకో సిస్టమ్ అభివృద్ధిపై తాము దృష్టి సారించామన్నారు. ఎయిర్ ట్రంక్ ఫ్యూచర్ క్యాంపస్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని ఆ సంస్థ సీఈవో రాబిన్ ఖుదాకు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో మరే ఇతర ప్రాంతాల్లో లేని కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని రాబిన్ ఖుదాకు లోకేష్ చెప్పారు. డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ కోసం రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు కూడా తమ వద్ద సిద్ధమవుతున్నాయని చెప్పారు. ప్రఖ్యాత హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో డేటా సెంటర్లను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది అక్టోబర్‌లో మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించారు.

ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి: కలెక్టర్ చిత్ర మిశ్రా

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం ప్రజావాణికి 188 దరఖాస్తులు వచ్చాయి.
ప్రజావాణి కార్యక్రమాన్ని సీఎంఓ అధికారులు పర్యవేక్షిస్తున్నారని సిబ్బంది నిబంధనలు పాటిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీ పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. శాఖల వారీగా పెండింగ్ లో ఉన్నలోకాయుక్త, ఎన్ హెచ్ఆర్సీ తో పాటు కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులనుఆదేశించారు. రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి:రెడ్ క్రాస్ సేవలను విస్తరించేందుకు, వరదలు, విపత్తులు, ఆపద వేళ బాధితులకు సహాయం అందించేందుకు ఉద్యోగులు రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం పొందాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాతవాహనలో రెండవ రోజు వ్యాయామ విద్య ప్రవేశ పరీక్షలు

యువత క్రీడా నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలి - ఆచార్య ఉమేష్

కరీంనగర్ జిల్లా ప్రతినిధి : ఉదయం న్యూస్ , జూన్ 01 :

శాతవాహన విశ్వవిద్యాలయం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వ్యాయామ విద్య-2026 ప్రవేశ పరీక్షలను రెండవ రోజు విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ లాంఛనంగా ప్రారంభించి మాట్లాడుతూ మొదటిరోజు పరీక్షలు చాలా కట్టుదిట్టంగా నిర్వహించామని వ్యాయామ విద్య పరీక్షలకు ఉన్న డిమాండ్ అనుసరించి కళాశాలలో సీట్లు పెరగాలని, అభ్యర్థులు శారీరక నైపుణ్య పరీక్షలో తమ యొక్క ప్రతిభను చూపాలని దానితో వారికి మెరుగైన మార్కులతో మంచి కళాశాలలో సీటు లభించే అవకాశం కలుగుతుందన్నారు. ప్రస్తుతం పరిమితమైన సీట్లు ఉన్నాయని దాంతో పోటీలలో అభ్యర్థులు తమ శక్తిమేరకు ప్రయత్నం చేసి శారీరక దృఢత్వ పరీక్ష, నైపుణ్య అభివృద్ధి పరీక్షలలో ప్రతిభ చాటుతూ తెలంగాణ పిఈసెట్ 2026 కి అర్హత సాధించాలని కోరారు. కొంతమంది అభ్యర్థులకు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొన్నట్లయితే వారికి అదనంగా మార్కులు లభించే అవకాశం ఉన్నదని, నైపుణ్యాలను ఇంకా మెరుగుపరుచుకోవాలని వచ్చే సంవత్సరంలోగా తాము 'బహుళ ప్రయోజన కాంప్లెక్స్' నిర్మాణాన్ని పూర్తిచేసి, అత్యాధునిక వసతులు కల్పించి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ క్రీడలతో మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని, అభ్యర్థులు శారీరకంగా దృఢత్వంగా ఉండడానికి ప్రత్యేక సాధన చేసి శక్తి మేరకు సత్తా చాటి ప్రతిభ సాధించాలన్నారు. వ్యాయామ విద్య ప్రవేశ పరీక్షల కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్ మాట్లాడుతూ వేసవి తాపం వలన అభ్యర్థులు అలసిపోకుండా ఉండడానికి ఉదయం 6:30 నుండి అన్ని సౌకర్యాలతో పరీక్షలు నిర్వహిస్తున్నామని రేపటినుండి మహిళలకు పరీక్షలు జరుగుతాయని, అనుభవిజ్ఞులైన టెస్టర్ లతో అభ్యర్థులకు దేహదారుఢ్య శారీరక పరీక్షలు నిర్వ నిర్వహిస్తున్నామని తెలిపారు.
రెండవరోజు బ్యాచిలర్ వ్యాయామ విద్యలో 712 దరఖాస్తు చేసుకోగా అందులో 531 మంది ప్రవేశ పరీక్షలో పాల్గొనగా 181 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని అలాగే డిప్లమా వ్యాయామ విద్యలో 285 మంది దరఖాస్తు చేసుకోగా 190 మంది పరీక్షలకు హాజరవుగా 95 మంది గైర్హాజరయ్యారని శారీరిక సామర్థ్య పరీక్షల్లో భాగంగా పురుషుల విద్యార్థులకు 100 మీటర్లు, 800 మీటర్ల పరుగు, షాట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్ పోటీలు నిర్వహించామని శరీర నైపుణ్య పరీక్షలకు సంబంధించి ఫుట్ బాల్ , వాలీబాల్, ఖో ఖో, క్రికెట్, కబడ్డీ పరీక్షలు నిర్వహించి నైపుణ్య పరీక్షలను పూర్తి చేశారని తెలిపారు. ఈ వ్యాయామ విద్య పరీక్ష రెండవ రోజు రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, శాతవాహన స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ నజీముద్దీన్ మునవర్, డాక్టర్ దీప్లా, డాక్టర్ జగన్, డాక్టర్ సుధాకర్ రావు,ఆచార్య సునీల్ కుమార్, శాతవాహన పీడీ విజయ్ కుమార్,వివిధ విశ్వవిద్యాలయ వ్యాయామ అధికారులు, వ్యాయామ శిక్షకులు పాల్గొని పరీక్షలను నిర్వహించారు.

తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకునికి అవమానం. గుంటి కురుమూర్తి ముదిరాజ్ పండుగ సాయన్న విగ్రహ కమిటీ అధ్యక్షులు.

ఉదయం న్యూస్ వనపర్తి.

బీసీ నాయకులు ఎదుగుతుంటే అసహనానికి గురవడమే కాకుండా మల్కాజ్గిరి ఎంపీ కి శ్ఈటల రాజేందర్ కి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక, అదేవిధంగా తెలంగాణలో బీసీ సామాజిక వర్గాల మధ్య చిచ్చు పెట్టి, బీసీలను ఐక్యం కాకుండా చేసే చర్యలో భాగంగానే అతనిపై దొంగ చాటుగా ఫ్లెక్సీలు పెట్టి మరియు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం వారి పిరికితనానికి నిదర్శనం,
డిమాండ్ ఫ్లెక్సీలు ఏర్పాటుచేసిన వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, అదేవిధంగా సోషల్ మీడియాలో దుష్ప్రచారానికి పాల్పడిన వారిపై సైబర్ కేసులు నమోదు చేయాలి.
బిసి సమాజంలో సీనియర్ నేతలకు వ్యక్తిగతంగా అవమాన అవమానించే సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి
గుంటి కురుమూర్తి ముదిరాజ్ పండుగా సాయన్న విగ్రహ కమిటీ అధ్యక్షులు

రైతుల భూ సమస్యలను పరిష్కరించాలి

తుగ్గలి:ఉదయం న్యూస్:

గత మూడు సంవత్సరాల నుండి ఆన్లైన్ నందు పెండింగ్లో గల రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ నాయకులు సోమవారం రోజున తుగ్గలి తహసిల్దార్ రవి కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రగుడి,ఉప్పర్లపల్లె, తుగ్గలి,మదనంతపురం తదితర గ్రామాలలో గల భూ సమస్యలను పరిష్కారం చేయాలని ఎన్నోసార్లు అర్జీలు అందజేసిన సమస్యలు పరిష్కారం కాలేదని,ఇప్పటికైనా ప్రత్యేక చొరవ చూపించి రైతులకు సంబంధించిన పంట పొలాల హెచ్చుతగ్గుల విస్తీర్ణంను సరిచేయాలని వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు,సిపిఎం నాయకులు రంగప్ప,రంగస్వామి,బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

పాల్గొన్న గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూన్ 01 :

పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని 16 వ వార్డు కుమ్మరి పాలెం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలోని 16వ వార్డుకు చెందిన వివిధ రకాల పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ టిడిపి అధ్యక్షులు పిల్లి చెన్నారావు, జీడిసిసి మాజీ డైరెక్టర్ వడ్డవల్లి సర్వేశ్వరరావు, గురజాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డవల్లి సాంబశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురకా వీరస్వామి, మండల జనసేన పార్టీ అధ్యక్షులు కామిశెట్టి రమేష్, పట్టణ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు కార్ సైదా, మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, మరియు సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల పట్టణంలో వివిధ హోదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

ఎర్రకోట రాజీవ్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న వైసీపీ నాయకులు

హాజరైన వైఎస్సార్సీపీ నేతలు తుగ్గలి మోహన్ రెడ్డి.విష్ణువర్ధన్ రెడ్డి.

తుగ్గలి: ఉదయం న్యూస్:

ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి జన్మదిన వేడుకలు వైసిపి పార్టీ నాయకులు మరియు కార్యకర్తల ఆధ్వర్యంలో ఆదివారం ఎర్రకోట గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి తుగ్గలి మోహన్ రెడ్డి, యువజన వైఎస్సార్సీపీ నాయకుడు గిరిగెట్ల విష్ణువర్ధన్ రెడ్డి, తదితర వైసిపి పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో చురుగ్గా విధులను నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని ఆయన తెలియజేశారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆశయాల కోసం నిరంతరం ప్రజలలో ఉంటూ కార్యకర్తల ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారని ఆయన తెలియజేశారు. ఆయన దగ్గర ఉన్న సేవా గుణంతోనే నేడు జరుగుతున్న జన్మదిన వేడుకలకు పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారన్నారు. ఈ సందర్భంగా ఎర్రకోట రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ తనపై అభిమానంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోటపాడు లో పెన్షన్లను పంపిణీ చేసిన టిడిపి నాయకుడు మూల శివరామిరెడ్డి...

కొలిమిగుండ్ల జూన్ 1 ఉదయం న్యూస్

కొలిమిగుండ్ల మండలంలోని కోటపాడు గ్రామంలో ఇవాళ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకుడు మూల శివరామిరెడ్డి నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అవ్వ తాతలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1000 రూపాయలు నుండి 4000 రూపాయల వరకు పెన్షన్లను పెంచిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కిందని కూటమి ప్రభుత్వంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు ప్రతి నెల ఒకటో తారీకు నే ఇస్తున్నందువల్ల అవ్వ తాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వెంకట మోహన్ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ట్యాంకర్లతో గ్రామానికి త్రాగునీరు సరఫరా.

హోళగుంద,ఉదయం న్యూస్:

నేరణికి గ్రామంలో త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా దాల్చడంతో ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి మల్లికార్జున సొంత ఖర్చులతో సోమవారం నేరణికి గ్రామ ప్రజలకు దాహార్తి తీర్చేందుకు రెండు ట్యాంకర్లతో త్రాగునీటిని సరఫరా చేశారు. ప్రజల నీటి ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఐదు రోజుల పాటు గ్రామంలోని ప్రతి కాలానికి నీటిని సరఫరా చేయిస్తామని చెప్పారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడంతో ఎంతో మేలు జరిగిందని వారికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లికార్జున,దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ వీర నాగప్ప,పోస్ట్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం
లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందించిన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టిన మంచూరు సూర్యనారాయణ రెడ్డి :బద్వేల్ నియోజకవర్గం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ 15వ వార్డుల శివానగర్ ప్రాంతంలో నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా లిఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి లి పాల్గొన్నారు. సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా అవ్వాతాతలు, దివ్యాంగులు మరియు ఇతర లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేయగా, వారి ముఖాల్లో కనిపించిన చిరునవ్వే తమకు కొండంత బలమని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్థానిక మహిళలు వార్డులో నెలకొన్న రోడ్ల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు మరియు మంచినీటి సరఫరా ఇబ్బందులను లిడీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన లిమంచూరు సూర్యనారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

పాల్గొన్న గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూన్ 01 :

పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని 16 వ వార్డు కుమ్మరి పాలెం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలోని 16వ వార్డుకు చెందిన వివిధ రకాల పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ టిడిపి అధ్యక్షులు పిల్లి చెన్నారావు, జీడిసిసి మాజీ డైరెక్టర్ వడ్డవల్లి సర్వేశ్వరరావు, గురజాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డవల్లి సాంబశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురకా వీరస్వామి, మండల జనసేన పార్టీ అధ్యక్షులు కామిశెట్టి రమేష్, పట్టణ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు కార్ సైదా, మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, మరియు సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల పట్టణంలో వివిధ హోదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

అవ్వ తాతలకు అండగా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా.

హోళగుంద,ఉదయం న్యూస్:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం ద్వారా అవ్వ తాతలు,వికలాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్న పెన్షన్ల పంపిణీ భరోసానిస్తుందని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబిజి గోవింద గౌడ అన్నారు. ఇందులో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు బుడగ జంగాల కాలనీలో నాయకులు,కార్యకర్తలతో కలిసి పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పై హర్షం వ్యక్తం చేస్తూ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పెన్షన్ లబ్ధిదారుల ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరి,ఎర్రి స్వామి,అంజి,బుడగ జంగాల రామంజీని,బాగోడి రాము,టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షులు ముల్లా మొయిన్,ఎం. హుస్సేన్ పీరా,టిడిపి యువ నాయకులు పంచగుండిగ వెంకటేష్,మల్లయ్య,బుడగ జంగాల రామయ్య,బడే సాబ్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. సంరక్షించాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి : ఉదయం న్యూస్

జూన్ 01 : వాతావరణ సమతుల్యత.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.
ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 1 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు పర్యావరణ ఉత్సవాలలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమీపంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ సత్యనారాయణ, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత, విద్యార్థులు మామిడి మొక్కలు నాటి.. నీటిని పోశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. పర్యావరణ ఉత్సవాల కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమాల్లో అందరినీ భాగస్వామ్యం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఉద్దిన్, ఉద్యానవన శాఖ అధికారి శరత్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విగ్రహంపై జరిగిన దాడిని నిరసిస్తూ

ఉదయం ప్రతినిధి శ్రీశైలం.

నంద్యాల పట్టణంలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహంపై జరిగిన దాడిని నిరసిస్తూ ఈరోజు శ్రీశైలమండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు నంద్యాల పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్‌లో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి విగ్రహంపై జరిగిన దాడి ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసిందని నాయకులు పేర్కొన్నారు.
ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత జ్ఞాపక చిహ్నాన్ని ధ్వంసం చేయడం అత్యంత బాధాకరమైన, ఖండనీయమైన చర్య అని వారు అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను వెంటనే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు...

ముస్తాబాద్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జ్యోతి...

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి : ఉదయం న్యూస్

జూన్ 01 : ముస్తాబాద్ మండల నూతన ఎస్సైగా జి.జ్యోతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై గణేష్ సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కావడంతో, ఆయన స్థానంలో జ్యోతి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతలను కాపాడటంతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా చెరువులకు 9.09 కోట్లు నిధులు మంజూరు

కడప బ్యూరో (మైదుకూరు) ఉదయం ప్రతినిధి

రైతు పక్షపతి ,రైతు బాంధవుడు మైదుకూరు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ 13 సంవత్సరాల సుదీర్ఘ కృషి పట్టుదలతో త్వరలో ఈ ప్రాంత రైతాంగం కల నెరవేరునున్న ది. డి ఎం ఎఫ్ టి నిధులనుండి ముదిరెడ్డిపల్లి, తిప్పిరెడ్డిపల్లి (గోడేరు)చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా 8 కోట్ల 90 లక్షలు నిధులు మంజూరయ్యాయి.. అదేవిధంగాచేన్నముక్కపల్లి ప్రధాన కాలువ ఎడమవైపు స్లూయిస్ నిర్మాణం కోసం శెట్టివారి పల్లె చెరువుకు తెలుగు గంగ నీటిని అందించేందుకు 19.90 లక్షలు మొత్తం వెరసి 9 కోట్ల 09 లక్షల రూపాయలు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ తెలియజేశారు..నిధుల మంజూరుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది..త్వరలోనే ఈ పనులకు ఈ టెండర్లు పిలిచి త్వరితగతిన పనులు ప్రారంభించేలా కృషి చేస్తామని తెలిపిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్..ఈ పనులను ఆరునెలల్లో పూర్తి చేసినీటిని అందిస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్. .ఆర్డీవో స్థాయి అధికారి పర్యవేక్షణ చేపట్టేలా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు..జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ గారికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు..పనులను ఆరు నెలల్లో పూర్తి చేసి రైతులకు సాగు, త్రాగు నీటి సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు..కడప జిల్లాలో మైదుకూరు నియోజకవర్గనికి ఈ అవకాశం రావడంతో అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్,కలెక్టర్ కు ఆ గ్రామాల రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ 291 దరఖాస్తులు స్వీకరణ

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి : ఉదయం న్యూస్



జూన్ 01: ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి 291 దరఖాస్తులు స్వీకరించారు.
అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కాగా ప్రజావాణి మొత్తం 291 దరఖాస్తులు వచ్చాయి.

డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలలోనూ ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలను సమిష్టిగా ఎదుర్కొందాం..!

రాయచోటి, జూన్ 01: (ఉదయం ప్రతినిధి)

రాష్ట్రంలో త్వరలో జరగబోవు స్థానిక ఎన్నికలను సమిష్టిగా ఎదుర్కొందామని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కోరారు. సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో సర్ ప్రక్రియపై ,స్థానికైనా ఎన్నికలపై వైకాపా నాయకులు కార్యకర్తలు సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూఓటర్ల నమోదు పక్రియలో బి ఎల్ ఏ లు కీలకమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ బూత్ లెవల్ ఏజెంట్స్ సమావేశం శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతనరాయచోటి పట్టణంలోని సుధ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించడంతో పాటు, చేపట్టాల్సిన కార్యాచరణ, అనుసరించాల్సిన మార్గదర్శకాలు మరియు బూత్ స్థాయి బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా లిగడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూఓటర్ల ప్రత్యేక సవరణ పక్రియ (సర్) లో బూత్ లెవల్ ఏజెంట్ ల పాత్ర కీలకమైనదన్నారు.పార్టీ అధినేత వైఎస్ జగన్ గారు
రాయచోటి నియోజక వర్గంలో 292 మందిని తన సొంత మనుషుల్లా గుర్తించి ఏజెంట్లుగా నియమించారని, వీరందరూ జగనన్న సైనికుల్లా ఓటరు నమోదు పక్రియలో పనిచేయాలన్నారు.అర్హులు ఓట్ల జాబితాలో ఉండేలా నిబద్ధతతో పని చేయాలన్నారు.ప్రతి బూత్ లోని ఓట్లర్ల జాబితాను బి ఎల్ ఏ లు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఓటర్ల చేర్పులు,మార్పులలో అభ్యంతరాలు ఉంటే తక్షణమే నిబంధనల ప్రకారం సంబంధిత బూత్ లెవల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అర్హుల ఓటు తొలగింపు జరగకుండా,అనర్హుల పేర్లు చేర్పులు జరగకుండా చూడాలన్నారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యతలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల కమీషన్ విడుదల చేసిన ఫారం6, 7 తో పాటు ఇతర అంశాలను ,జాబితాలో ఇతర అంశాలను ,జాబితాలో దొంగ ఓటర్లను ఎలా గుర్తించాలి, అర్హత ఉన్నప్పటికీ ఓటర్లను ఉద్దేశ్య పూర్వకంగా ఎలా తొలగిస్తారు అనే విషయాలను స్క్రీన్ పై వివరించారు.ప్రతి ఓటు ఎంతో విలువైనది..ఒక్క గ్రామంలో ఒక్క ఓటు.. మండలం, నియోజక వర్గ స్థాయికి చేరేసరికి వేలల్లో మార్పు చూపుతుందని, అది గెలుపును ప్రభావితం చేస్తుందన్న విషయాన్ని గుర్తు పెట్టు కోవాలన్నారు.వైఎస్ఆర్ సిపి సానుభూతి పరుల ఓట్ల తొలగింపునకు ప్రయత్నించే అవకాశం ఉందని, వాటినన్నింటినీ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.ఓటర్ల తుది జాబితా విడుదల అయ్యేంత వరకూ జాగ్రత్తగా, బాధ్యతగా పనిచేయాలన్నారు.రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది.
కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలనను కొనసాగిస్తోందన్నారు.తెలుగుదేశం పార్టీ ఇటీవల నిర్వహించిన మహానాడు లో వైఎస్ జగన్ ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారే కానీ అభివృద్ధి, ప్రజా సమస్యలపై దృష్టి సారించడం లేదన్నారు.
రెండేళ్ల పాలన లో వారు చెప్పుకునేదానికి ఏ సంక్షేమ, అభివృద్ధి పథకం లేవన్నారు.ఒక్క కొత్త పెన్షన్ కానీ, ఒక్క కొత్త ఇల్లు కానీ మంజూరు చేయలేదన్నారు.జిల్లా కేంద్రముగా ఉన్న రాయచోటిని తీసేసి, ఈ ప్రాంత ప్రజల కలలను చిదిమివేశారని ఆయన ధ్వజమెత్తారు.స్థానిక ఎన్నికలను సమష్టిగా ఎదుర్కొందాం..
త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమిష్టిగా ఎదుర్కొందామని ఆయన పిలుపునిచ్చారు.

దక్షిణ తీర రైల్వే జోన్ ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన అధ్యాయం
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు కొంకా రాధ అభినందనలు

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూన్ 01:

ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన దక్షిణ తీర రైల్వే జోన్ 2026 జూన్ 1వ తేదీ నుండి అధికారికంగా అమలులోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను అని దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధ అన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడు తూ, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం--2014లో రాష్ట్రానికి ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు చేయాలనే హామీని నెరవేర్చిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను అని రాధ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేస్తూ రైల్వే అభివృద్ధి అంశాలపై కృషి చేస్తున్న నరసరావుపేట లోక్‌సభ సభ్యులు లావు కృష్ణదేవరాయలు కి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను అని రాధా అన్నారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లతో పాటు విశాఖపట్నం డివిజన్‌ను కలుపుకొని ఏర్పడిన దక్షిణ తీర రైల్వే జోన్ రాష్ట్ర రైల్వే అభివృద్ధికి, పారిశ్రామిక ప్రగతికి, సరుకు రవాణా విస్తరణకు, ఉపాధి అవకాశాల పెంపుకు మరియు ప్రయాణికుల సేవల మెరుగుదలకు ఎంతో దోహదపడనుంది అని అన్నారు. విశాఖపట్నం కేంద్రంగా ఈ కొత్త జోన్ ఏర్పడడం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టుల అమలు మరింత వేగవంతం అవుతుందని విశ్వసిస్తున్నాము అన్నారు. ముఖ్యంగా పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల ప్రాంతం మరియు
నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రైల్వే సేవలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షిస్తున్నాము అని అన్నారు. అదేవిధంగా, నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో కొత్త రైళ్లు, స్టేషన్ అభివృద్ధి పనులు, ప్రయాణికుల సౌకర్యాల విస్తరణ మరియు సరుకు రవాణా మౌలిక సదుపాయాల కల్పనకు దక్షిణ తీర రైల్వే ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను అని అన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చరిత్రలో ఒక స్వర్ణాధ్యాయంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను అని కొంకా రాధ అన్నారు.

నరసరావుపేటలో కృష్ణ 83వ జయంతి వేడుకలు

సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఏర్పాటు చేద్దాం
కృష్ణ, మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు ఎండి ఫారూఖ్ వెల్లడి

నరసరావుపేట, ఉదయం న్యూస్, జూన్ 01 :

నరసరావుపేట పట్టణంలోని చిలకలూరిపేట రోడ్డులో గల అమ్మనాన్నల ప్రేమాలయం వృద్ధులఆశ్రమంలో పల్నాడు జిల్లా ఉ టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు ఎండి. ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో సూపర్ స్టార్ కృష్ణ 83వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ బులియన్ మర్చంట్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ పాల్గొని ముందుగా కేక్ కట్ చేసి అక్కడి వృద్ధులకు మరియు అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.
నరసరావుపేట పట్టణ అధ్యక్షులు ఫారూఖ్ బాబు మాట్లాడుతూ, మా హీరో కృష్ణ స్వర్గస్తులై సుమారు 4 సంవత్సరాలు కావస్తున్నా నేటికి ఆయన మీద అభిమానం మాత్రం మా మనస్సులో చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. అలాగే ఆయన జ్ఞాపకశీ గా నరసరావుపేట పట్టణంలో కూడ ఒక విగ్రహాన్ని వీలయినంత తొందరగానే ఏర్పాటు చేయాలను కుంటున్నట్లు తెలియజేశారు. నరసరావుపేట పట్టణంలో కూడా కృష్ణ సీనియర్ అభిమానులు ఆర్థికంగా స్థిరపడిన వారు చాలామంది ఉన్నారని, కనీసం కొందరు సహకరించిన మనం సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్నీ ఏర్పాటు చేసుకోవటం పెద్ద పనేమీ కాదన్నారు. ఈ కార్యక్రమంలో సినీయర్ అభిమానులు పత్తికొండ వెంకటరావు, బి.కొండలరావు, పద్మాలయవేణు, లింగంగుంట్ల రాములు, షేక్.నబీబాజీ, ఎన్.గోపికృష్ణ, ఫోటోగ్రాఫర్ చిన్నికృష్ణ , మన్నేపల్లిశ్రీనివాసరావు, ఎన్.జయకృష్ణ, షేక్.మీరావలి, దప్పుచంద్ర శేఖర్, కుక్కల పౌలు, సాగర్ కె.రమేష్ , ప్రిన్స్ బాషా, బాలస్వామి మరియు ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

ప్రజా పాలన ప్రగతి ప్రాణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి 12వ వరకు నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కే.హైమావతి జిల్లా అటవీశాఖ అధికారి పద్మజారాణి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలుపుతూ మరియు అడవులు వన్యప్రాణుల సంరక్షణ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి 12వరకు అటవీశాఖ మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారిచే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, భాగస్వాములై పర్యావరణ పరిరక్షణ, మరియు అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు పాటుపడాలని, అటవీ శాఖ అధికారులు పర్యావరణ పరిరక్షణలో అడవులు, వన్యప్రాణుల, ప్రాముఖ్యత పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, అటవీశాఖ అధికారులు, ఇతర అధికారుల తదితరులు పాల్గొన్నారు.

జై జవాన్ జై కిసాన్ ఫ్రీ డిఫెన్స్ అకాడమీ వనపర్తి అగ్ని వీర కోచింగ్ సెంటర్ ఎక్స్ సర్వీస్ మెన్ కే మహేష్ ఆధ్వర్యంలో తీర్చిదిద్దడమే మా సంస్థ ధ్యేయం.

ఉదయం న్యూస్ వనపర్తి

జై జవాన్ జై కిసాన్ ఫ్రీ డిఫెన్స్ అకాడమీ వనపర్తి అగ్ని వీర్ ఆర్మీ కోచింగ్ సెంటర్ కోచ్ ఎక్స్ సర్వీస్ మ్యాన్ ఆర్మీ ఫిజికల్ ట్రైనర్ కే మహేష్, జిల్లా కలెక్టర్ ఇఖ్రా , స్పోర్ట్స్ ఆఫీసర్ ఖతీఎఎ జుఇ సర్వీస్ మ్యాన్స, మరియు వనపర్తి జిల్లా యువకులు వనపర్తి ప్రజల ఆధ్వర్యంలో యువకులను తీర్చిదిద్దడమే మా ఆశయం మా అకాడమీలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నరసింహ ,శివ .ఎడ్యుకేషన్ ఇవ్వడం జరుగుతుంది, 18 సంవత్సరాలు ఆర్మీలో ఆర్మీ జవాన్లకు ట్రైనింగ్ ఇచ్చిన అనుభవంతో ఈ జై జవాన్ జై కిసాన్ ఫ్రీ డిఫెన్స్ అకాడమీ నిర్వహించడం జరిగింది, 2025 బ్యాచ్ మా అకాడమీలో 10 మెంబర్స్ ట్రైనింగ్ తీసుకోవడం జరిగింది అందుట్లో 8 మెంబర్స్ ఫిజికల్ సెలెక్ట్ కావడం జరిగింది 6 మెంబర్స్కు మెరిట్ రావడం జరిగింది, మా జై జవాన్ జై కిసాన్ ఫ్రీ డిఫెన్స్ అకాడమీలో ఫ్రీ ఫిజికల్ ట్రైనింగ్, ఫ్రీ ఎడ్యుకేషన్, ఫ్రీ ఆర్మీ డాక్టర్స్ ఫ్రీ మెడికల్ టెస్ట్ చేయడం జరుగుతుంది, మరియు హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుంది, మా అకాడమీలో ఎలాంటి డాక్యుమెంట్ , అగ్రిమెంట్ , డబ్బులు గాని తీసుకోవడం జరగదు నీ శ్రమ ఆయుధమైతే నీ విజయం నీకు బానిస అవుతుంది, శ్రమించు పోరాడు విజయాన్ని సాధించు జై జవాన్ జై కిసాన్.

పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తరువాతనే
నవ నిర్మాణ సభ పెట్టుకోవాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

తెలంగాణ అస్థిత్వం,ఆత్మగౌరవం దెబ్బతీసేలా మాట్లాడిన పవన్ కళ్యాణ్ బీజేపీ ఎజెండా మోస్తున్నారు.
తెలంగాణ మీద విషం కక్కి తెలంగాణ ప్రజల చూపు పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని చెప్పిన పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం మానేసినా అని బహిరంగంగా చెప్పిన వ్యక్తి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే మాకు అభ్యంతరం లేదు కానీ ఇక్కడ నవ నిర్మాణ సభ పెడితే తీవ్ర ఆక్షేపిస్తున్నాం.కన్న తల్లికి గాజులు కొనలేని వాడు పినతల్లి కి ఒడ్డాణం చేస్తారని సమేత ఉంది కుట్ల రాయి తీయలేని వాడు ఎట్లా రాయి తీస్తాడా,తెలంగాణ ఆవిర్భావ నేడు దినోత్సవం దీనిని ప్రతి తెలంగాణ బిడ్డ వేడుకల పండగల జరుపుకుంటాం.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కలిసి విడిపోయిన రాష్ట్రంగా మాకు ప్రేమ ఉంటది భారతీయులుగా ఇతర రాష్ట్రాలను గౌరవించాలి అవమాన పరుచుకోవద్దు,తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలనుకుంటే ఎవరైనా పాల్గొనచ్చు.ఆంధ్రపదేశ్ ఉప ముఖ్యమంత్రి గా చేయలేనిది ఇక్కడికి వచ్చి నవ నిర్మాణ సభ పెడితే ఎవరు వినడానికి సిద్ధంగా లేరు.
తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం తినను అన్న వెధవ వచ్చి. ఇక్కడ తెలంగాణ పట్ల మొసలి కన్నీరు కారిస్తే ఒప్పుకోము వాస్తవంగా పవన్ కళ్యాణ్ సినిమా నటుడు.తెలంగాణ లో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడి తెలంగాణ వాతావరణాన్ని కలుషితం చేయాలని బీజేపీ తో లోపాయికారి ఒప్పందం చేసుకొని పవన్ కళ్యాణ్ ఈ నటన స్టార్ట్ చేశారు.2014 లో నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు పోచేస్తున్నప్పుడు పవన్ కళ్యాణ్ ఇక్కడికి వచ్చారు తొడకలు తీస్తాం అని చెప్పం తెలంగాణ కళ్ళ దృష్టి పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోయాయనీ చెప్పిన పవన్ కళ్యాణ్ తెలంగాణ రక్తం ఉన్న ఏ బిడ్డ ఆయన సభకు పోరు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవసినిమాల్లో దేశభక్తిక చూపించడం కాదు నిజ జీవితంలో దేశభక్తి చూయించు పవన్ కళ్యాణ్. దేశంలో నిరుద్యోగం పెరుగుతుంది. నిరుద్యోగులంతా ఇబ్బంది పడుతున్నారు. మీ ఫ్యాన్స్ చాలామంది నిరుద్యోగులే ఉన్నారు చేతనైతే వారికి ఉద్యోగాలు ఇప్పించు కేవలం జై జైలు కొట్టించుకొని పస్తులు ఉంచడం తగదు.

శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ ఏర్పాట్లను: పరిశీలించిన ఈవో

వేములవాడ ప్రతినిధి, ఉదయం న్యూస్

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వేసవి సెలవులు ముగింపు దశకు చేరుకోవడంతో విద్యార్థులు తిరిగి పాఠశాలలు,హాస్టళ్లకు వెళ్లే ముందు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.
ఉదయం నుంచే భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు.
అలాగే రుద్రాభిషేకం, అన్నపూజ, నిత్య చండీహోమం, నిత్య కల్యాణం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, లింగార్చన, ఆకుల పూజ తదితర విశేష పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.
భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ ఈవో ఎల్. రమాదేవి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించి, ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం, కోడె మొక్కుల క్యూలైన్ల వద్ద ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, క్యూలైన్లు, ఇతర సౌకర్యాలపై అధికారులను ఆదేశించారు.

బద్వేలు మున్సిపల్ కమిషనర్ గా హరినాథ్

బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేలు మున్సిపాలిటీ కమిషనర్ గా హరినాథ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు గతంలో కమిషనర్ గా ఉన్న నరసింహారెడ్డి ఆరు నెలలపాటు సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో హరినాధు ను ప్రభుత్వం నియమించింది

వామ్మో ఎండలకు మాడిపోతున్నాం"కూలి కార్మికుల ఆవేదన?

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ వేడి నుంచి రక్షణ కల్పించేలా కార్మిక చట్టాల్లో మార్పులేవీ
సలహాలు ఎవరి ప్రాణాలు కాపాడలేవు, కార్మిక సంఘాలు:ఎండలు దడపుట్టిస్తున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాయంత్రం నాలుగు గంటలవరకు వేడి గాలులు, ఉక్కపోతతో పాటు అమాంతంగా సూర్యుడు తారెత్తిస్తున్నాడు. 46 డిగ్రీల నుంచి అంతకుపైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇంటి నుంచి కాలు తీసి అడుగు బయటకు వేయలేని పరిస్థితి. ఇక కార్మికుల పరిస్థితి మరింత దారుణంగా మారింది అని.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ, ఉపాధి పనిలో ఉన్న కార్మికులు,కార్మికవర్గమంతా వేడి వాతావరణానికి తట్టుకోలేక పోతోంది. పనిచేయకపోతే కూలి రాదు దీంతో వారికి పూట గడవటం కష్టమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వా లు సూచనలు, సలహాలతోనే సరిపెడుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి సలహాలు కార్మికులను కాపాడలేవని, కార్మిక చట్టాల్లో వేడి నుంచి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.
డబ్బున్న పెద్దలు, యాజమాన్యాలు ఎండ తగలకుండా ఎయిర్ కండిషనర్లు పెట్టుకుంటున్నారు. కానీ కార్మిక వర్గానికి మాత్రం ఎలాంటి వెసులుబాటూ ఉండటంలేదు.'వామ్మో' ఎండలకు మాడిపోతున్నాం,మాకు నిప్పుల కొలిమి లో పనిచేయడానికి మరింత స్పష్టమైన నిబంధనలను చేర్చేలా భారతదేశ కార్మిక చట్టాలను సంస్కరించాలి అని పలు కార్మిక సంఘాలు లిఖితపూర్వకంగా డిమాండ్ చేశాయి. ఇటీవలి సంవత్స రాలలో రికార్డు స్థాయిలో నమోదవుతున్న ఉష్ణోగ్రతలు, వేడిగాలుల కారణంగా, యజమానులు పని గంటలను పునా ప్రణాళిక చేయాలని, కార్మికులకు తాగునీటిని అందుబాటులో ఉంచాలని కోరుతూ ప్రభుత్వ సంస్థలు సలహా లు జారీ చేశాయి. కానీ ప్రాణాంతక మైన వేడిని ఎదుర్కోవడానికి ఇది సరిపోదని కార్మికులు అంటున్నారు. సలహాలు ఎవరినీ కాపాడలేవు
వృత్తిపరమైన భద్రతా ప్రమాదాల చట్టం
పని ప్రదేశంలో ఆరోగ్యం, భద్రతను నియంత్రించే వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం,పని పరిస్థితుల ఓఎస్‌హెచ్ కోడ్ నుంచే వేడి నుంచి రక్షణ చర్యలకు సంబంధించిన నిబంధనలు ఆదర్శవంతంగా ఉండాలి అని..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు కోరారు.
తెలంగాణలో గణాంకాలు ఇలా:
2024లో తెలంగాణ గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్, హీట్‌వాచ్ సంయుక్తంగా నిర్వహించిన ఒక సర్వే ప్రకారం 51.81 శాతం మంది పనిచేస్తున్నప్పుడు వడదెబ్బకు గురయ్యారు. 18.07 శాతం మంది ఎండదెబ్బ,ఇతర చర్మ సమస్యలను ఎదుర్కొన్నారు. 27 శాతం మంది డీహైడ్రేషన్ లక్షణాలను అనుభవించారు.

రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించాలి.

ఉదయం న్యూస్ ప్రతినిధి పాడేరు న్యూస్

: అల్లూరి జిల్లా ఆదివాసిలకు ఖరీఫ్ సీజన్లో రైతులకు, సకాలంలో సబ్సిడీ విత్తనాలు, ఎరువులు ఆదివాసి రైతులకు సకాలంలో అందించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో ఈరోజు సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సత్యనారాయణ, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ. గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ: ఆదివాసిలకు ఖరీఫ్ సీజన్లో రైతులకు, సకాలంలో సబ్సిడీ విత్తనాలు, ఎరువులు మరియు ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా రైతులకు అందిస్తే, రైతుల వ్యవసాయానికి విత్తనాలు లాంటిది కొనుక్కోవడానికి రైతులకు ఉపయోగపడుతుందని తొలకరి వర్షాలు పడుతుండడంతో రైతులు ముమ్మరంగా వ్యవసాయ సాగులో నిమగ్నమవుతారు కనుక తక్షణమే సకాలంలో ప్రభుత్వం సబ్సిడీ మీద విత్తనాలు ఎరువులు రైతులకు పంపిణీ చేయాలని ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమాఖ్య నాయకులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు పెట్ల పోతురాజు, సింహాచలం అమర్ కే రాజు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వైయస్ జగన్ ను అప్రదిష్ట పాల్జేసేందుకే కూటమి ప్రభుత్వం లిక్కర్ స్కాం సృష్టి.

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

వైయస్సార్ సిపి చీఫ్, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ప్రజలలో అప్రదిష్ట పాల్జేసేందుకు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అసలు జరగనే లేని లిక్కర్ స్కాం ను సృష్టించి వై.యస్ జగన్ వద్ద నమ్మకంగా పనిచేసిన, అవినీతి మరకలు లేని వారందరినీ విచారణ పేరుతో వేధించి, విషం చిమ్మి,జైళ్లకు పంపి, పైశాచికానందం పొందుతోందని, ప్రభుత్వానికి, కూటమినేతలకు ఇలాంటి ఆలోచనలు రావడం పోగాలం దాపురించేనని వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దువ్వూరు మండలం, గుడిపాడు గ్రామంలోని, దువ్వూరు సింగల్ విండో మాజీ చైర్మన్ తుమ్మల మస్తాన్ రెడ్డి స్వగృహంలో సోమవారం సాయంత్రం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ అసలు జరగని లిక్కర్ స్కాంలో, లిక్కర్ తో సంబంధంమేలేని వైయస్సార్ సిపి మాజీ శాసనసభ్యుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జగన్ ఓ ఎస్ డి కృష్ణమోహన్, ఐ.ఏ.ఎస్ అధికారి ధనుంజయ రెడ్డి లాంటి జగన్ టీంను ఇప్పటికే అన్యాయంగా, అక్రమంగా జైళ్లకు పంపి అమరకలను వై.యస్ జగన్ కు అంటించేందుకు విష గ్లోబెల్స్ ప్రచారం చేస్తుందని ఆయన ఆందోళన, ఆవేదన వ్యక్తపరిచారు. కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజానీకంలో చెడ్డ పేరు వచ్చినప్పుడు, ప్రభుత్వం ఇబ్బందుల్లో పడ్డప్పుడు దానిని దారి మళ్లించేందుకు, పక్కదారి పట్టించేందుకు ప్రతి 3,4 నెలలకోక సారి వై.యస్ జగన్ కు ఆప్తులైన వారిని సిట్ పేరుతో విచారణకు పిలిపించి వారిని తీవ్ర ఇబ్బందులు పెడుతూ వ్యక్తిగత హననానికి ప్రభుత్వమే పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. అందులో భాగంగానే నేడు వై.యస్ జగన్ పి.ఎ. కె. నాగేశ్వరరెడ్డి (కేఎన్ఆర్) వంతు వచ్చిందని ఆయన మండిపడ్డారు. సిట్ అధికారులు విచారించారని ఏవేవో కట్టు, కల్పిత కథలు ఎల్లో మీడియా... పత్రికల్లో కోడి కూయకముందే వస్తుండడంతో కేఎన్ఆర్ ను విచారిస్తున్నది సిట్ నా? ఎల్లో మీడియానా? అన్న అంశం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందన్నారు. కేఎన్ఆర్ ది వివాదాలు లేని, తన పని తాను చేసుకపోయే వ్యక్తిత్వం గల వ్యక్తి అయినప్పటికీ వై.యస్ జగన్ కు నమ్మిన బంటు అయినందునే కేఎన్ఆర్ ను చెడ్డవానిగా, విలాస వంతునిగా, నిత్యం విదేశీ పర్యాటకునిగా చిత్రీకరిస్తున్నారని ఇది తీవ్ర అభ్యంతకరమన్నారు. వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో పనిచేస్తున్న వివాద రహితుడిగా ఉన్న పుత్త శివశంకర్ రెడ్డిని కేఎన్ఆర్ బినామీగా పేర్కొంటూ సిట్ విచారణ పేరుతో వేధించడం సిగ్గుచేటని తాను దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటి పైకి రెండు వేల మంది కూటమినేతలు వెళ్లి కుటుంబాన్నంతా నిర్బంధించి, ఇంటిని, వాహనాలను, ఫర్నిచర్ ను తగలబెట్టి, ధ్వంసం చేయడం... తిరిగి అంబటినే జైలుకు పంపడం చేసింది
కాక, మాజీమంత్రి జోగి రమేష్ ఇంటిపై పెట్రోలు బాంబులు విసిరి, ధ్వంసం చేసి, వారి కుటుంబ సభ్యులను భయభ్రాంతులు చేసింది కాక, తెలుగు రాష్ట్రాల్లో అనేక విశ్లేషణ చేసిన ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసులు నమోదు చేసి, వ్యక్తిగత హననానికి పాల్పడింది కాక, భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ సిపి సోషల్ మీడియా యాక్టివ్ లిస్ట్ లపై వందలాది కేసులు నమోదు చేసి వేధించింది కాక, దేశంలో ఆంధ్రప్రదేశ్ శాంతి భద్రతలలో అట్టడుగు స్థాయిలో ఉన్న వైయస్సార్ సిపిని గొడ్డలి పార్టీ అనడం, వై.యస్ జగన్ పై వ్యక్తిగత హననానికి పాల్పడుతూ విషం చిమ్ముతున్న కూటమి పార్టీలు, దర్టీయస్ట్ పొలిటికల్ పార్టీలని ఆయన స్పష్టం చేస్తూ ఇలాంటి పార్టీలకు, నేతలకు సరైన సమయంలో బుద్ధి చెప్పడం ఖాయమని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు.

6500 మంది పోలీస్ అధికారులతో మెగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన: డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

తెలంగాణలో సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ సవాళ్లను ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖ సరికొత్తగా మారాలని పిలుపునిచ్చిన డీజీపీ.
రాష్ట్రంలో ఆహార కల్తీ నిరోధక విభాగంతో పాటు రోడ్ సేఫ్టీ, టెక్నాలజీ, విజిలెన్స్ కోసం కొత్త విభాగాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి.ప్రజల కోసం ప్రతిరోజూ మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు సందర్శన వేళలుగా కేటాయించాలని ఆదేశం.

బండి కోసం మండు టెండలో సైకిల్ యాత్ర: పెరుగు వెంకటేశ్వర్లు జాతీయవాది

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను రాజకీయంగా దెబ్బతీసేందుకు జరుగుతున్న కుట్రల నుండి కాపాడటంతోపాటు ఆయనకు మానసిక ప్రశాంతత కల్పించాలని కోరుతూ తిరుపతికి చెందిన 46 ఏళ్ల జాతీయ వాది పెరుగు వెంకటేశ్వర్లు "సైకిల్ యాత్ర" చేపట్టారు. తిరుపతి అలిపిరి వద్ద గంగమ్మకు మొక్కులు చెల్లించుకుని శక్తి సంకల్ప యాత్ర పేరుతో గత నెల 25న సైకిల్ యాత్ర ప్రారంభించారు. తిరుపతి మీదుగా మొదలైన సైకిల్ యాత్ర ఒంటిమిట్ట, కడప,నంద్యాల, మైదుకూరు, కర్నూలు మీదుగా తెలంగాణలో అడుగుపెట్టారు. అలంపూర్ మీదుగా పెబ్బేరు, జడ్చర్ల, బాలానగర్, షాద్ నగర్, శంషాబాద్ మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు. ప్రతిరోజు సగటున 85 కి.మీల చొప్పున సైకిల్ తొక్కుకుంటూ సోమవారం హైదరాబాద్ కు చేరుకున్నారు. వాస్తవానికి తిరుపతి నుండి కరీంనగర్ వరకు శక్తి సంకల్ప యాత్ర చేపట్టిన పెరుగు వెంకటేశ్వర్లు. బండి సంజయ్ కుమార్ హైదరాబాద్ లోనే ఉన్నారని సమాచారం రావడంతో నేరుగా బంజారాహిల్స్ లోని కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాసానికి చేరుకున్నారు.
పెరుగు వెంకటేశ్వర్లు సైకిల్ యాత్ర గురించి బీజేపీ కార్యకర్తల నుండి సమాచారం అందుకున్న బండి సంజయ్ పెరుగు వెంకటేశ్వర్లును తన నివాసానికి సాదరంగా ఆహ్వానించారు.తాను జాతీయ వాదినని, జాతీయ వాదులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండాలనే సంకల్పంతో ఈ యాత్ర చేపట్టానని ఈ సందర్భంగా పెరుగు వెంకటేశ్వర్లు సంజయ్ కు తెలిపారు. మండుటెండను లెక్క చేయకుండా జాతీయ వాదులకు అండగా నిలుస్తూ పెరుగు వెంకటేశ్వర్లు చేస్తున్న "శక్తి సంకల్ప యాత్ర" అభినందనీయమన్నారు. అనంతరం పెరుగు వెంకటేశ్వర్లును శాలువాతో సన్మానించడంతోపాటు భోజన ఆతిథ్యమిచ్చారు.

వేముల" జన్మదిన వేడుకలకు "కవ్వంపల్లి" హాజరు

కరీంనగర్ జిల్లా ప్రతినిధి : ఉదయం న్యూస్ , జూన్ 01 :

హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సోమవారం జరిగిన ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం జన్మదిన వేడుకలకు మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, డాక్టర్ సెల్ సలహాదారు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేకంగా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వేముల వీరేశంకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, కేక్ కట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా సేవలో వేముల వీరేశం మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఆయురారోగ్యాలతో ప్రజలకు
సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.వేముల వీరేశం ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

సీతాఫలం తింటే గుండెకి మంచిదా..

శరీరంలో ఐరన్ లోపం ఉన్నవారికి మేలు చేసే పండ్లలో సీతాఫలం కూడా ఒకటి. ఈ పండులో ఐరన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీంతో పాటు విటమిన్ సి, ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా ఈ పండు తింటే చాలా సమస్యలు దూరమవుతాయి.

సీతాఫలంలో పోషకాలు.. సీతాఫలంలో ఎన్నో విటమిన్స్, ఖనిజాలు ఉన్నాయి. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ కె, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్‌లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి ఇమ్యూనిటీని బలంగా చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. విటమిన్ ఎ కళ్ళు, ఎముకలు, ఇమ్యూనిటీకి మంచిది.

గుండెకి.. సీతాఫలంలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇందులో విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు రాకుండా కాపాడతాయి. రోజూ సీతాఫలం తింటే ధమనులు క్లీన్ అవుతాయి. గుండె జబ్బుల ప్రమాదం దూరమవుతుంది.

ఐరన్ కంటెంట్.. సీతాఫలంలో ఐరన్ కంటెంట్ ఇతర పండ్ల కంటే ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాముల సీతాఫలంలో 6.7 మిల్లీగ్రాములు ఉంటుంది. ఇది రోజువారీ అవసరమైన ఐరన్‌లో 36 శాతం ఉంటుంది. రోజూ సీతాఫలాన్ని తింటే శరీరంలో ఐరన్ లోపం తగ్గుతుంది. దీంతో రక్తహీనత వంటి సమస్యలు దూరమవుతాయి. అందుకే, ఐరన్ లోపంతో బాధపడేవారు ఈ పండు తినాలి.

క్యాన్సర్..క్యాన్సర్ సమస్యని దూరం చేసేందుకు హెల్దీ ఫుడ్స్ తీసుకోవాలి. అందులో భాగంగా యాంటీ ఆక్సిడెంట్స్, ఫైటో కెమికల్స్ ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్ డ్యామేజ్‌ని తగ్గిస్తాయి. ఇది క్యాన్సర్ అభివృద్ధిని నిరోధించడంలో సాయపడుతుంది. సీతాఫలం తింటే క్యాన్సర్ ఉన్నవారికి చాలా మంచిది. సీతాఫలంలో విటమిన్ ఎ, విటమిన్ బి6, విటమిన్ సి, జింక్, రాగి వంటి పోషకాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలు, మొటిమలు, అలర్జీలు, ఇతర చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి.

జపనీస్ బనానా డైట్..

జపనీస్ బనానా డైట్.. ఇలా చేస్తే ఈజీగా బరువు తగ్గుతారట.. బరువు తగ్గడానికి చాలా మంది ట్రై చేస్తుంటారు. అందులో ఎన్నో డైట్స్ ఉన్నాయి. హెర్బల్ జ్యూస్‌లు, హెర్బల్ టీలు, సలాడ్స్ తినడం, ఫుడ్‌ని స్కిప్ చేయడం వంటివి చేస్తారు. వీటితో పాటు అరటిపండ్లు తింటే కూడా బరువు పెరుగుతారని అంటారు. కానీ, వీటిని ఎలా తింటే బరువు తగ్గుతారో ఇప్పుడు తెలుసుకుందాం.

ఉదయాన్నే అరటిపండ్లు.. జపాన్‌లో ఉదయాన్నే నీటిని తాగాలి. రూమ్ టెంపరేచర్‌లో ఉన్న నీరు. తర్వాత అరటిపండ్లతో అక్కడివారు వారి రోజుని ప్రారంభిస్తారు. ఉదయాన్నే వారి కడుపు నిండా ఈ పండుని తింటారు. 2, 3 అరటి పండ్లు తిన్నాక చాలా మందికి కడుపు నిండుగా ఉంటుంది.దీంతో రోజుకి సరిపడా పోషకాహారం అందినట్లుగా అవుతుంది. కడుపు నిండుగా ఉంటుంది. దీంతో ఎక్కువగా తినరు. కాబట్టి, బరువు తగ్గుతారు. వీటితో పాటు మరికొన్ని కూడా ఫాలో అవ్వాలి. 8 తర్వాత.. ఇక రాత్రి 8 తర్వాత ఎలాంటి ఫుడ్ తీసుకోవద్దు. ముఖ్యంగా స్వీట్స్ అస్సలు తినొద్దు. వీటితో పాటు పాలు, పాల ఉత్పత్తులు, ఆల్కహాల్, కెఫిన్‌కి దూరంగా ఉండాలి. రాత్రుళ్ళు తక్కువగా తింటే హాయిగా నిద్రపడుతుంది. దీంతో బాడీకి రెస్ట్ అందుతుంది. దీంతో పాటు నీరు కూడా ఎక్కువగా తీసుకోవాలి.

ఎలా పనిచేస్తుంది.. బరువు తగ్గడంలో ఉదయాన్నే అరటిపండు తిని, రాత్రుళ్ళు స్నాక్స్ తినకపోవడం అనేది మంచి ప్రభావాన్ని తీసుకొస్తుంది. అరటిపండులో ఫైబర్‌తో పాటు మంచి పోషకాలు ఉంటాయి. ఇవి హెల్దీగా ఉదయాన్నే బూస్ట్‌ని అందిస్తాయి. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది.

నిపుణుల ప్రకారం.. అయితే, ఉదయాన్నే అరటిపండు తినడం అందరికీ ఒకేలా ఉండదు. వ్యక్తి నుంచి వ్యక్తికి మారుతుంటాయి. అరటిపండ్లు పోషకాలతో నిండి ఉన్నప్పటికీ బ్రేక్‌ఫాస్ట్ బదులు తింటే పూర్తిగా పోషకాహారం అందినట్లు కాదు. ఇందుకోసం ఎక్కువ రకాల పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్, హోల్ గ్రెయిన్స్ తినాలి. దీని వల్ల బరువు తగ్గుతారు. ఈ డైట్‌లో వర్కౌట్ చేయకపోయినా పర్లేదు. లేదు మీరు వాకింగ్, జాగింగ్ చేసినా బానే ఉంటుంది. హ్యాపీగా ఈ డైట్‌లో తింటూనే బరువు తగ్గండి.

అన్‌వాంటెడ్ హెయిర్ దూరమవుతుంది

చాలా మందికి ఫేస్‌పై అన్ వాంటెడ్ హెయిర్ ఉంటుంది. ఇది చూడ్డానికి ఇబ్బందిగా ఉంటుంది. ఈ సమస్యని దూరం చేయాలంటే కొన్ని ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో చూద్దాం. మగవారికి గడ్డం పెరగడం కామన్. అది వారికి అందంగా ఉంటుంది. కానీ, కొంతమంది ఆడవారికి హార్మోన్స్ ప్రాబ్లమ్ వల్ల చాలా మందికి అవాంఛిత రోమాలు వస్తాయి. గడ్డం దగ్గర పెదవుల పైన ఇలా వస్తుంటుంది. దీని వల్ల వారికి ఇబ్బందిగా ఉంటుంది. ఆ సమస్యని దూరం చేసేందుకు ప్రతిసారి పార్లర్స్ వెళ్తుంటారు. కానీ, కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో తెలుసుకోండి.

చిన్నారులలో నమ్మకం మరియు భద్రతా భావం కలిగించడం ఎలా..!

కారణాలు.. చాలా మందికి హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్, జన్యుశాస్త్రం కారణంగా అవాంఛిత రోమాలు వస్తుంటాయి. వీటిని దూరం చేసేందుకు ఇంటి చిట్కాలు కూడా ఉన్నాయి.

బొప్పాయి మాస్క్.. బొప్పాయి, పసుపు మాస్క్ కూడా జుట్టు కుదుళ్ళని బలహీనపరుస్తుంది. కాబట్టి, దీనిని కూడా వాడొచ్చు. పండిన బొప్పాయి పండుని పేస్టులా చేయండి. ఇందులో పసుపుతో కలపి మాస్క్‌లా చేయండి. దీనిని ఫేస్‌పై అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే ఉంచి క్లీన్ చేయండి. షుగర్, లెమన్ స్క్రబ్.. చక్కెర, నిమ్మరసంతో తయారు చేసిన స్క్రబ్ కూడా చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. ముఖంపై వెంట్రు కల్ని దూరం చేస్తుంది. ఈ ప్యాక్ కోసం చక్కెర, నిమ్మరసాన్ని బాగా మిక్స్ చేయండి. దీనిని ముఖంపై స్క్రబ్ చేయండి. కాసేపటి తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి.

ఎగ్ మాస్క్.. చర్మాన్ని బిగుతుగా మార్చే గుణాలు గుడ్డులో ఉన్నాయి. గుడ్డులోని తెల్లసొనలో కొద్దిగా చక్కెర పిండి, మొక్కజొన్న పిండి వేసి మాస్క్‌లా వేయండి. ముఖానికి అప్లై చేసి ఆరిన తర్వాత పీల్ మాస్క్‌లా తీసేయండి. దీని వల్ల ఫేషియల్ హెయిర్ దూరమై చర్మం ఎక్స్‌ఫోలియేట్ అవుతుంది. అన్ వాంటెడ్ హెయిర్‌ని రిమూవ్ చేయడంలో ఈ రెండు కూడా చాలా బాగా పనిచేస్తాయి. పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. పాలు ఎక్స్‌ఫోలియేట్‌గా పనిచేస్తాయి. ఈ రెండింటిని కలిపి సమస్య ఉన్న దగ్గర అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే ఉంచి గోరువెచ్చని నీటితో క్లీన్ చేసుకోండి. ఓట్స్, అరటిపండు.. ఓట్స్‌లో అరటిపండు కలపాలి. దీనిని స్క్రబ్‌లా చేయొచ్చు. ముందుగా ఈ రెండింటిని బాగా కలపి ముకానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

ఈ ప్యాక్, ఆయిల్ అప్లై చేస్తే జుట్టు రాలడం తగ్గుతుంది..

పొడవైన, నల్లని వెంట్రుకలు అంటే అందరికీ ఇష్టమే. కానీ, నేటి కాలంలో చాలా కారణాల వల్ల జుట్టు రాలుతుంది. చిన్న వయసులోనే జుట్టు తెల్లబడడం, రాలిపోవడం వంటి సమస్యలు వస్తున్నాయి. మగవారిలో, ఆడవారిలోనూ ఈ సమస్య కామన్‌గా మారింది. ఈ సమస్యని తగ్గించేందుకు నూనెలు, షాంపూలు మారుస్తుంటారు. అలా కాకుండా కొన్ని ఇంటి చిట్కాలు వాడొచ్చు. అవేంటో తెలుసుకోండి.

ఉల్లిపాయ.. ఉల్లిపాయలో ఎన్నో గొప్ప గుణాలు ఉన్నాయి. అవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కేవలం ఆరోగ్యానికే కాదు.. అందానికి కూడా ఉల్లిపాయ హెల్ప్ చేస్తుంది. జుట్టు రాలే సమస్యకి ఉల్లి చెక్ పెడుతుంది. అందుకోసం ఏం చేయాలో తెలుసుకోండి.

తయారీ విధానం.. ముందుగా మీడియం సైజ్‌లో ఉన్న రెండు ఉల్లిపాయ తొక్క తీసి నాలుగు ముక్కలుగా చేయాలి. వీటిని మిక్సీజార్‌లో వేయాలి. అరగ్లాసు నీరు పోసి పేస్టులా చేయాలి.దీనిని తలకి, స్కాల్ప్, జుట్టు కుదుళ్ళకి అప్లై చేయాలి. వేళ్ళతో బాగా మసాజ్ చేయాలి. అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత కెమికల్స్ లేని సాంపూతో జుట్టుని క్లీన్ చేయండి.

కరివేపాకు.. కరివేపాకులో ఎక్కువగా ప్రోటీన్, బీటా కెరోటిన్స్ ఉంటాయి. ఇవి జుట్టు రాలడాన్ని తగ్గించడంలో కీ రోల్ పోషిస్తాయి. కాబట్టి, వీటిని హెయిర్ ప్యాక్స్, ఆయిల్‌లా ప్రిపేర్ చేసి వాడితే జుట్టు రాలడం తగ్గుతుంది.

ఏం చేయాలంటే.. ముందుగా చిన్న పాన్ తీసుకుని మూడు, నాలుగు టేబుల్ స్పూన్ల కొబ్బరినూనెని వేడి చేయండి. ఆ తర్వాత నూనెలో కరివేపాకు వేసి మరిగించండి. తర్వాత గ్యాస్ స్టౌ ఆఫ్ చేయాలి. తర్వాత నూనెని చల్లారనివ్వండి. ఈ నూనెని వడకట్టి తర్వాత జుట్టుకి అప్లై చేయాలి. రెండు చేతులతో మసాజ్ చేయాలి. తర్వాత గంట పాటు అలానే ఉండి మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.

ఉసిరి.. మనందరికీ తెలిసినట్లుగా ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది స్కాల్ప్ రక్త ప్రసరణ పెంచుతుంది. జుట్టు సమస్యల్ని దూరం చేస్తుంది.

ఆయిల్ మసాజ్.. తలస్నానాకి ముందు తలకి కొబ్బరినూనె రాయండి. బాగా జుట్టుని మసాజ్ చేయండి. దీని వల్ల రక్త ప్రసరణ అందుతుంది. దీని కారణంగా వెంట్రుకలకి పోషణ అందుతుంది. దీంతో జుట్టు పెరుగుతుంది. రాలడం తగ్గుతుంది.

అచ్చు రెస్టారెంట్ దానిలా ఉంటుంది..!

ఈ టిప్స్ ఫాలో అయితే.. మీ కూరల్లో గ్రేవీ చిక్కగా వస్తుంది, అచ్చు రెస్టారెంట్ దానిలా ఉంటుంది..!

రెస్టారెంట్ కర్రీస్.. థిక్ గ్రేవీతో, మంచి కలర్‌తో చూడగానే తినేయాలని అనిపిస్తాయి. ఇంట్లో వండినప్పుడు ఎంత ట్రై చేసినా అలారావు. కొన్నిసార్లైతే.. చిక్కటి గ్రేవీ కోసం ట్రై చేస్తే.. పలుచగా, జారుడుగా వస్తుంటుంది. మన కష్టం అంతా వృథా అయిపోతుంది. కూర వండేప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే.. గ్రేవీ చిక్కగా, టేస్టీగా వస్తుంది.

జీడి పప్పుతో.. పనీర్ గ్రేవీ, కాజూ మసాలా, ఆలూ మసాలా, చికెన్ మసాలా, పన్నీర్ మటర్ మసాల వంటి రిచ్ గ్రేవీ కూరలు వేండేప్పుడు జీడిపప్పు పేస్ట్‌ని ఉపయోగించండి. దీనిలో కొన్ని జీడిపప్పుల్ని వేయించుకొని మెత్తటి పేస్ట్‌లా చేసుకొని కూర ఉండికేప్పుడు తిప్పుతూ మిక్స్ చేసేయండి. ఇది కర్రీ టేస్ట్ కూడా పెంచుతుంది, ఆరోగ్యానికి కూడా మంచిది.

జీడిపప్పుకు బదులుగా.. బాదం, గుమ్మడి, నువ్వులు, పల్లీలు కూడా వాడుకోవచ్చు.

పెరుగుతో.. కొన్ని రకాల మసాల కూరల్లో.. పెరుగు, ఫ్రెష్ క్రీమ్‌లను వాడి చిక్కటి గ్రేవీ తీసుకురా వచ్చు. ఒక బౌల్‌లో చిక్కటి పెరుగు తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కూరలో వేసి కలపాలి. కలిపే ముందు గ్యాస్ సిమ్‌లో పెట్టుకుంటే.. పెరుగు తరకలుగా రాకుండా ఉంటుంది. దీనిలో కొద్దిగా మసాలా, కారం వేస్తే గ్రేవి చిక్కగా రుచికరంగా వస్తుంది. పెరుగు కర్రీకి మంచి మైల్డ్ టేస్ట్ తీసుకొస్తుంది.

శనగపిండి కలపొచ్చు.. కూర గ్రేవి చిక్కగా మారడానికి.. రెండు టేబుల్‌స్పూన్ల వేయించిన శెనగపిండిని ఒక గిన్నెలో తీసుకొని నీళ్లు పోస్తూ, ఉండలు కట్టకుండా మరీ చిక్కగా కాకుండా, మరీ జారుడుగా కాకుండా కలుపుకోవాలి. ఆపై దీన్ని ఉడుకుతున్న కూరలో వేసి బాగా కలపాలి. శనగపిండి కూర టేస్ట్‌ను కూడా పెంచు తుంది. శనగ పిండి ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. టమాటాతో.. ఒక ప్యాన్‌లో కొద్దిగా నూనె వేసి కొన్ని ఉల్లిపాయ ముక్కలు, వెల్లుల్లి రెబ్బల్ని దోరగా వేయించాలి. ఆపై ఒక బౌల్ టొమాటో ముక్కల్ని వేసి.. ఓసారి కలిపి మూత పెట్టి మగ్గనివ్వాలి. బాగా మగ్గిన తర్వాత వీటిని పూర్తిగా చల్లారనిచ్చి మిక్సీ పట్టుకుంటే.. రుచికరమైన టొమాటో ప్యూరీ సిద్ధం. ఇలా తయారుచేసిన ప్యూరీని ఏ కర్రీలోనైనా నేరుగా వాడేయచ్చు. ఇది కూరకు రిచ్ లుక్, గ్రేవీని కూడా తీసుకొస్తుంది.

పిల్లలకి రాత్రిపూట జ్వరం రాకుండా ఉండేందుకు..

పిల్లలకి రాత్రిపూట జ్వరం రాకుండా ఉండేందుకు ఏం చేయాలంటే.. వాతావరణంలో మార్పులు రావడం వల్ల చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఈ టైమ్‌లో పెద్దలకే కాదు పిల్లలకి కూడా సమస్యలు వస్తాయి. అందులో భాగంగా పిల్లలు జలుబు, జ్వరం వస్తుంటుంది. ముఖ్యంగా రాత్రుళ్ళు జ్వరం ఎక్కువగా వస్తుంది. దీనికి గల కారణాలు ఏంటో తెలుసుకుందాం.

కారణాలు.. సాధారణంగా పిల్లలకి రాత్రి పూట జ్వరం రావడానికి ఇన్ఫెక్షన్ కారణమవ్వొచ్చు. న్యుమోనియా, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా పిల్లలకి రాత్రి జ్వరం వస్తుంది. అదనంగా శ్వాసకోశ ఇన్ఫెక్సన్ కారణంగా పిల్లలకి జ్వరం వస్తుంది. నిపుణుల ప్రకారం, కొంతమంది పిల్లలకి రాత్రి జ్వరం వస్తే మరికొంతమందికి మధ్యాహ్నం రాత్రి కూడా ఫీవర్ ఉంటుంది. పిల్లలకి 2 నుండి 3 రోజుల పాటు ఎక్కువ జ్వరం ఉంటుంది. కొంతమంది పిల్లలకి రాత్రి, మధ్యాహ్నం జ్వరం వస్తుంది. ఈ సమయంలో ముక్కు కారటం, గొంతు నొప్పి, ఎరుపు, అసౌకర్యం, చిరాకు ఉంటుంది.

జీర్ణ సమస్యలు.. జీర్ణ కోశ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా జ్వరమొస్తుంది. అతిసారం వంటి సమస్యలు ఉంటే రాత్రి పూట జ్వరం వస్తుంది.

చెవి ఇన్ఫెక్షన్స్.. చెవి ఇన్ఫెక్షన్ కారణంగా పిల్లలకి జ్వరం వస్తుంది. ఇన్ఫెక్షన్స్ పెరిగేకొద్దీ ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఇది పిల్లల్లో జ్వరానికి కారణమవుతుంది. అందుకే రాత్రిపూట జ్వరం వస్తుంది.

దంతాలు.. పిల్లలకి పళ్ళు వచ్చేటప్పుడు కూడా జ్వరమొస్తుంది. ఈ కాలంలో పిల్లల నిద్ర సమయం మారుతుంది. దీని కారణంగా రాత్రిపూట జ్వరం ఎక్కువగా నిద్ర వస్తుంది. ఇబ్బందిగా కూడా ఉంటుంది.పిల్లలకి 2 నుండి 3 రోజుల పాటు ఎక్కువ జ్వరం ఉంటుంది. కొంతమంది పిల్లలకి రాత్రి, మధ్యాహ్నం జ్వరం వస్తుంది. ఈ సమయంలో ముక్కు కారటం, గొంతు నొప్పి, ఎరుపు, అసౌకర్యం, చిరాకు ఉంటుంది.

ఎలా తగ్గించాలి.. పిల్లలని శుభ్రంగా ఉంచండి. వారికి కూడా క్లీన్‌గా ఉండడం నేర్పించండి. బయటి నుండి వచ్చాక చేతులు, కాళ్ళు కడగడం, భోజనం చేసే ముందు సబ్బుతో చేతుల కడుక్కోవడం ముఖ్యం. పిల్లల వయసు ప్రకారం క్రమం తప్పకుండా టీకాలు వేయండి. దీనికోసం డాక్టర్‌ని కనుక్కోవచ్చు. దగ్గు, జలుబు, జ్వరం, మరేదైనా ఇన్ఫెక్షన్ ఉన్న పిల్లల దగ్గర్నుంచి దూరంగా ఉంచండి. పిల్లల గదిని ప్రశాంతంగా ఉంచండి. హ్యాపీగా నిద్రపోనివ్వండి. పిల్లల ఆహారంలో అవసరమైన మార్పులు చేయండి. పౌష్టికాహారాన్ని ఇవ్వండి. దీని వల్ల ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి. జ్వరం ఎక్కువ రోజులు వస్తే రెగ్యులర్‌గా చెక్ చేయండి.

రెండో కప్పు.. ఛలో కిప్పు



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండో టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఆదివారం జరిగిన ఐపీఎల్-19 ఫైనల్లో ఈ డిఫెండింగ్ ఛాంపియన్ 5 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్‌పై విజయం సాధించింది. మొదట గుజరాత్ తీవ్రంగా తడబడింది. బెంగళూరు బౌలర్ల ధాటికి 8 వికెట్లకు 155 పరుగులే చేయగలిగింది. రసిఖ్ సలామ్ (3/27), భువనేశ్వర్ (2/29), హేజిల్‌వుడ్ (2/37), కృనాల్ పాండ్య (1/23) ఆ జట్టును దెబ్బతీశారు. వాషింగ్టన్ సుందర్ (50 నాటౌట్; 37 బంతుల్లో 5ఐ4) టాప్ స్కోరర్. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' కోహ్లి (75 నాటౌట్; 42 బంతుల్లో 9ఐ4, 3ఐ6) చెలరేగడంతో లక్ష్యాన్ని ఆర్సీబీ 18 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వెంకటేశ్ అయ్యర్ (32; 16 బంతుల్లో 4ఐ4, 2ఐ6) రాణించాడు. తొలి క్వాలిఫయర్‌లో బెంగళూరు 92 పరుగుల తేడాతో గుజరాత్‌ను చిత్తు చేసిన సంగతి తెలిసిందే

నిలిచిన విరాట్: తక్కువ లక్ష్యాన్నే నిర్దేశించినా.. ఆర్సీబీపై ఒత్తిడి తేవడానికి టైటాన్స్ ప్రయత్నించింది. కానీ ఆ జట్టుకు కోహ్లి అడ్డుగా నిలిచాడు. కడవరకూ క్రీజులో ఉండి తన జట్టును గెలిపించాడు. గుజరాత్ బ్యాటర్లు తడబడ్డ అదే పిచ్‌పై ఛేదనను బెంగళూరు ధాటిగా ఆరంభించింది. ఓపెనర్లు కోహ్లి, వెంకటేశ్ అయ్యర్ ధనాధన్ షాట్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. రబాడ ఓవర్లో అయ్యర్ మూడు ఫోర్లు, సిక్స్ బాదాడు. సిరాజ్ ఓవర్లో రెండు ఫోర్లు కొట్టిన కోహ్లి.. రబాడ బౌలింగ్‌లో వరుసగా 4, 4, 6, 4తో విరుచుకుపడ్డాడు. 4 ఓవర్లకే 55/0తో లక్ష్యాన్ని మరింత తేలికగా మార్చుకుంది ఆర్సీబీ. ఆ దశలో వరుస ఓవర్లలో అయ్యర్, పడిక్కల్ (1)ను ఔట్ చేసి పోటీలోకి వచ్చే ప్రయత్నం చేసింది టైటాన్స్. కానీ పాటీదార్ (15)తో కలిసి కోహ్లి ఇన్నింగ్స్ నడిపించాడు. పరుగుల వేగం తగ్గినా ఆర్సీబీ కంగారూ పడాల్సిన అవసరం లేకపోయింది. 8 ఓవర్లకు స్కోరు 88/2. కానీ రషీద్ ఖాన్ ఒకే ఓవర్లో పాటీదార్, కృనాల్ (1)ను ఔట్ చేసి మ్యాచ్‌లో కాస్త ఆసక్తి నింపాడు. గుజరాత్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఆ తర్వాత పరుగులు అంత తేలికగా రాలేదు. కానీ చక్కని బ్యాటింగ్‌ను కొనసాగించిన కోహ్లి.. ఎలాంటి నాటకీయతకు అవకాశమివ్వలేదు. టిమ్ డేవిడ్ (24; 17 బంతుల్లో 3ఐ4, 1ఐ6), జితేశ్ శర్మ (11 నాటౌట్)లతో కలిసి పని పూర్తి చేశాడు.

తేలిపోయిన గుజరాత్: మొదట టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న బెంగళూరు బంతితో సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మందకొడి పిచ్‌పై షాట్లు ఆడడం టైటాన్స్‌కు కష్టమైపోయింది. టాప్ ఆర్డర్‌పై అతిగా ఆధారపడ్డందుకు ఆ జట్టు మూల్యం చెల్లించుకుంది. పేసర్లు భువనేశ్వర్, హేజిల్‌వుడ్ మరోసారి సత్తా చాటారు. మూడో ఓవర్లో గిల్ (10)ను ఔట్ చేయడం ద్వారా టైటాన్స్ పతనాన్ని హేజిల్‌వుడ్ ఆరంభించగా.. తర్వాతి ఓవర్లో సుదర్శన్ (12)ను భువి ఔట్ చేశాడు. అక్కడి నుంచి టైటాన్స్‌కు అన్నీ కష్టాలే. వికెట్లు క్రమం తప్పకుండా పోగా.. స్కోరు బోర్డు కష్టంగా కదలింది. నిశాంత్ సింధు (20), బట్లర్ (19) జట్టును ఆదుకునేందుకు ప్రయత్నించారు కానీ.. అది కాసేపే. 13వ ఓవర్లో బట్లర్ స్టంపౌటయ్యే సమయానికి స్కోరు 73 మాత్రమే. అయితే మరో ఎండ్‌లో సుందర్ నిలబడ్డాడు. అర్షద్ ఖాన్ (15), తెవాతియా (7), హోల్డర్ (7), రషీద్ ఖాన్ (7) ఔటైనా.. సుందర్ నిలబడడంతో గుజరాత్ జట్టు కష్టంగానైనా 150 దాటింది.

గుజరాత్ ఇన్నింగ్స్: సుదర్శన్ (సి) జితేశ్ (బి) భువనేశ్వర్ 12; గిల్ (సి) పాటీదార్ (బి) హేజిల్‌వుడ్ 10; నిశాంత్ (సి) పడిక్కల్ (బి) రసిఖ్ 20; బట్లర్ (స్టంప్డ్) జితేశ్ (బి) కృనాల్ 19; సుందర్ నాటౌట్ 50; అర్షద్ (సి) రసిఖ్ (బి) హేజిల్‌వుడ్ 15; తెవాతియా (సి) పాటీదార్ (బి) రసిఖ్ 7; హోల్డర్ (సి) హేజిల్‌వుడ్ (బి) భువనేశ్వర్ 7; రషీద్ ఖాన్ (సి) షెపర్డ్ (బి) రసిఖ్ 7; రబాడ నాటౌట్ 3; ఎక్స్‌ట్రాలు 5 మొత్తం: (20 ఓవర్లలో 8 వికెట్లకు) 155; వికెట్ల పతనం: 1-22, 2-26, 3-55, 4-73, 5-99, 6-115, 7-142, 8-151; బౌలింగ్: డఫీ 4-0-38-0; భువనేశ్వర్ 4-0-29-2; హేజిల్‌వుడ్ 4-0-37-2; రసిఖ్ 4-0-27-3; కృనాల్ 4-0-23-1.

బెంగళూరు ఇన్నింగ్స్: వెంకటేశ్ (సి) రబాడ (బి) సిరాజ్ 32; కోహ్లి నాటౌట్ 75; పడిక్కల్ (సి) అర్షద్ (బి) రబాడ 1; పాటీదార్ (సి) రబాడ (బి) రషీద్ 15; కృనాల్ ఎల్బీ (బి) రషీద్ 1; డేవిడ్ (సి) బట్లర్ (బి) అర్షద్ 24; జితేశ్ నాటౌట్ 11; ఎక్స్‌ట్రాలు 2; మొత్తం: (18 ఓవర్లలో 5 వికెట్లకు) 161; వికెట్ల పతనం: 1-62, 2-63, 3-89, 4-91, 5-132; బౌలింగ్: సిరాజ్ 4-0-36-1; రబాడ 3-0-44-1; హోల్డర్ 2-0-16-0; రషీద్ 4-0-25-2; అర్షద్ 4-0-32-1; ప్రసిద్ధ్ 1-0-7-0

బలహీనత మీద కొట్టారు

ఒక పెద్ద మ్యాచ్‌లో మన బలాన్ని బట్టి ఆడడం కంటే ప్రత్యర్థి బలహీనతను చూసి దెబ్బ కొట్టడం కీలకం. ఆర్సీబీ ఆదివారం అదే చేసింది. ఈ సీజన్లో ఫైనల్ ముందు వరకు గుజరాత్ చేసిన మొత్తం పరుగుల్లో 65 శాతం సాధించింది టాప్-3 బ్యాటర్లే. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్.. మూడో నంబర్ బ్యాటర్ జోస్ బట్లర్‌లే జట్టు బ్యాటింగ్ భారాన్నంతా మోస్తూ వచ్చారు. అయితే క్వాలిఫయర్-1లో ఓపెనర్లను త్వరగా ఔట్ చేసి గుజరాత్‌ను దెబ్బ తీసిన ఆర్సీబీ.. ఫైనల్లోనూ అదే చేసింది. రెండో క్వాలిఫయర్లో ఏకంగా 167 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన ఓపెనర్లను 26 పరుగులకే పెవిలియన్ చేర్చడంతో గుజరాత్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురు దెబ్బ తగిలింది. బట్లర్ కాసేపు నిలిచినా, అతను పెద్ద స్కోరు చేయకుండానే వెనుదిరగడంతో జీటీ పనైపోయింది. టాప్-3 బ్యాటర్ల మీద అతిగా ఆధారపడడం జీటీ కొంప ముంచింది. ఆ బలహీనత మీదే దెబ్బ కొట్టి కప్పు ఎగరేసుకుపోయింది ఆర్సీబీ.

పులి-మేకతో రోజా రీ ఎంట్రీ

సీనియర్ నటి, ఫైర్ బ్రాండ్ రోజా సెల్వమణి ఒకప్పుడు తెలుగు, తమిళ్ ఇండస్ట్రీలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రోజా.. రాజకీయాల్లోకి వచ్చాకా సినిమాలు తగ్గించారు. ఇక తాజాగా రోజా తమిళ్ సినిమాలో రీఎంట్రీ ఇచ్చారు. దాదాపు 12 ఏళ్ళ తరువాత ఆమె నటిస్తోన్న చిత్రం లెనిన్ పాండియన్. ఈ సినిమా తెలుగులో పులి మేక అనే పేరుతో రిలీజ్ కానుంది. డి.డి. బాలచంద్రన్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రానికి మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించారు. ఈ చిత్రంలో గంగై అమరన్, దర్శన్ గణెశిశన్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే పులి మేక చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా తెలుగు ట్రైలర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం గ్రామీణ నేపథ్యం, రాజకీయాలు, మరియు పోలీసు వ్యవస్థ చుట్టూ తిరిగే ఒక పవర్‌ఫుల్ సామాజిక డ్రామాగా రూపొందింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ఒక సామాన్య రైతు స్వేచ్ఛగా జీవించలేకపోతున్నాడనే బలమైన సంభాషణతో ఈ ట్రైలర్ మొదలయ్యింది. ఇంకోపక్క కానిస్టేబుల్ గా హీరో ఎన్ని అవమానాలు పడుతున్నాడో చూపించారు. పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుళ్లపై జరిగే అణిచివేత, ఉన్నతాధికారుల అహంకారం, మరియు మట్టి మాఫియా వల్ల గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అన్యాయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. చట్టం, న్యాయం, మరియు అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా జరిగే పోరాటమే ఈ సినిమా కథగా తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో రోజా ఒక వయస్సు మళ్ళిన మహిళగా కనిపించారు. మరి ఈ చిత్రంతో రోజా రీఎంట్రీ ఎలా ఉండబోతుందో చూడాలి.

వారణాసి స్క్రిప్ట్స్ లీక్.. జక్కన్న మౌనం



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచే ఈ ప్రాజెక్ట్‌పై అభిమానులు, సినీ వర్గాల్లో ఆసక్తి పెరుగుతూనే ఉంది. ఇటీవల విడుదలైన టీజర్‌తో ఈ చిత్రం ప్రేక్షకులను ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లబోతోందనే సంకేతాలు మరింత బలపడ్డాయి. అయితే సినిమా షూటింగ్ ఎంత వేగంగా సాగుతోందో, అంతే వేగంగా లీకుల సమస్య కూడా చిత్రబృందాన్ని వెంటాడుతోంది. ముఖ్యంగా రాజమౌళి సినిమాల విషయంలో భద్రతా చర్యలు అత్యంత కట్టుదిట్టంగా ఉంటాయని పేరుంది. గతంలో ఆయన తెరకెక్కించిన చిత్రాల సమయంలో కూడా లీకులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కానీ 'వారణాసి' విషయంలో మాత్రం వరుసగా కొన్ని విజువల్స్ బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. కొద్ది నెలల క్రితం మహేష్ బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాల్గొన్న కీలక సన్నివేశానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చిత్రబృందంపై రాజమౌళి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని యూనిట్ సభ్యులను హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది.ఆ తర్వాత కొంతకాలం పరిస్థితి సద్దుమణిగినప్పటికీ, తాజాగా మరోసారి లీకుల వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇటీవల చిత్రీకరించిన ఉగ్రభట్టి గుహల నేపథ్యంలోని కీలక సన్నివేశాలకు సంబంధించిన కొన్ని విజువల్స్ సోషల్ మీడియాలో దర్శనమివ్వడంతో అభిమానులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ దృశ్యాలు సినిమా కథలో కీలక భాగంగా భావిస్తున్న నేపథ్యంలో వాటి లీక్ కావడం యూనిట్‌కు ఆందోళన కలిగిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది నెటిజన్లు ఈ లీకులు ఉద్దేశపూర్వకంగా బయటకు వచ్చినవై ఉండొచ్చని అభిప్రాయపడుతుండగా, మరికొందరు లీకైన సన్నివేశాలు తుది చిత్రంలో ఉండకపోవచ్చని కామెంట్లు చేస్తున్నారు. ఇంకొందరు మాత్రం రాజమౌళి తనదైన శైలిలో పరిస్థితిని హ్యాండిల్ చేస్తున్నారని, సరైన సమయంలో స్పందిస్తారని భావిస్తున్నారు.

రికార్డులు తిరగరాస్తున్న కరుప్పు

300 కోట్ల వసూళ్లను దాటిన మూవీ

తమిళ స్టార్ హీరో సూర్య మరోసారి తన స్టార్ పవర్‌ను బాక్సాఫీస్ వద్ద నిరూపించారు. టాలెంటెడ్ దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. డివైన్ ఎలిమెంట్స్, కమర్షియల్ అంశాలు, భావోద్వేగాలతో రూపొందిన ఈ చిత్రం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన రూ.300 కోట్ల గ్రాస్ కలెక్షన్ల మైలురాయిని అధిగమించి కొత్త రికార్డు సృష్టించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా సూర్య పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషనల్ పర్ఫార్మెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో కుటుంబ ప్రేక్షకులు, యువత, మాస్ ఆడియన్స్ నుంచి సమానమైన ఆదరణ లభిస్తోంది. 'కరుప్పు' కథలోని ఆధ్యాత్మిక నేపథ్యం, భారీ స్థాయి విజువల్ ట్రీట్, కమర్షియల్ ఎలిమెంట్స్ సమతుల్యత సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. ప్రేక్షకులను ఆరంభం నుంచి క్లైమాక్స్ వరకు ఆసక్తిగా కట్టిపడేసే విధంగా దర్శకుడు ఆర్జే బాలాజీ కథను తెరకెక్కించారని సినీ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. సినిమా విజయంలో సాంకేతిక విభాగం పాత్ర కూడా కీలకమైంది. యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ అందించిన నేపథ్య సంగీతం, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.రూ.300 కోట్ల మార్క్‌ను దాటిన 'కరుప్పు' ఇప్పుడు మరిన్ని వసూళ్ల రికార్డులపై కన్నేసింది. తమిళ సినీ పరిశ్రమలో కూడా 'కరుప్పు' ఒక ప్రత్యేక విజయగాథగా నిలిచేలా కనిపిస్తోంది.



దర్శకుడు సంపదీప్ రెడ్డి సమర్పణలో

రోమాంచకం

అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో సంచలన విజయాలను అందుకున్న స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. టాలీవుడ్ యువ నటులు సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోమాంచకం'. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను సందీప్ సమర్పించబోతున్నాడు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమాపై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఒక ఎమోషనల్ నోట్ కూడా రాసుకొచ్చారు. చలనచిత్ర పరిశ్రమలో పంపిణీదారుగా తనకు ఇది మొదటి ప్రాజెక్ట్ అని వెల్లడించారు. కథ వింటున్నంత సేపూ తాను ఎంతగానో నవ్వుకున్నానని, ఈ వినోదం వెనుక ఒక బలమైన ఎమోషన్ కూడా దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ఎంతో వైవిధ్యమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రంగా ఈ 'రోమాంచకం' సినిమా రాబోతోందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

కరిష్మాకపూర్ తాజా వెబ్ సీరిస్ బ్రౌన్

బాలీవుడ్ సీనియర్ నటి కరిష్మా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ 'బ్రౌన్'. ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సిరీస్ కోల్‌కతా నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ అని తెలుస్తుంది. ఒకప్పుడు నగరంలోనే అత్యుత్తమ పోలీసు అధికారిణిగా పేరు తెచ్చుకుని ఆ తర్వాత జరిగిన కొన్ని సంఘటనల వల్ల మానసిక క్షోభను అనుభవిస్తూ, మద్యానికి బానిసైన రీటా బ్రౌన్ (కరిష్మా కపూర్) అనే ఆఫీసర్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. నగరంలో ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె దారుణ హత్యకు గురికావడంతో, ఈ కేసును దర్యాప్తు చేయడానికి రీటా బ్రౌన్ మళ్లీ విధుల్లోకి రావలసి వస్తుంది. ఈ క్రమంలో ఆమె తన జూనియర్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ అర్జున్ (సూర్య శర్మ)తో కలిసి విచారణను ప్రారంభిస్తుంది. ఈ కేసును ఛేదించే ప్రక్రియలో వారు తమ వ్యక్తిగత జీవితంలోని బాధలను, గతాన్ని ఎలా ఎదుర్కొన్నారనేదే ఈ సిరీస్ కథాంశం. ఈ సిరీస్ గురించి కరిష్మా కపూర్ మాట్లాడుతూ, రీటా బ్రౌన్ పాత్ర నేను ఇప్పటివరకు పోషించిన పాత్రల కంటే పూర్తి భిన్నమైనది. ఈ కథలోని భావోద్వేగాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. అభినయ్ డియో దర్శకత్వంలో, జీ స్టూడియోస్ నిర్మించిన ఈ 'బ్రౌన్' వెబ్ సిరీస్ జూన్ 5 నుంచి ప్రముఖ ఓటీటీ ఎ÷-లాట్‌ఫారమ్ 'జీ5' లో స్ట్రీమింగ్ కాబోతుంది.

అజిత్ కుమార్‌కు మాతృవియోగం

తమిళ సినీ పరిశ్రమలో ప్రముఖ నటుడు అజిత్ కుమార్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తల్లి మోహిని మణి శనివారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోసంబంధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె, చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ వర్గాలు వెల్లడించాయి. 84 ఏళ్ల మోహిని మణి మరణవార్త తెలిసిన వెంటనే తమిళ సినీ వర్గాలు, అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆమెకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వారిలో అజిత్ కుమార్‌తో పాటు అనూప్ కుమార్, అనిల్ కుమార్ కూడా ఉన్నారు. కుటుంబ సభ్యులతో ఎంతో ఆప్యాయంగా ఉండే మోహిని మణి మరణం వారి కుటుంబానికి తీరని లోటుగా మారింది.2023లో అజిత్ తండ్రి పి.ఎస్. మణి అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. తల్లి మరణవార్త అందుకున్న వెంటనే విదేశాల్లో ఉన్న అజిత్ కుమార్ అత్యవసరంగా చెన్నైకి బయలుదేరినట్లు సమాచారం. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.